

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 2 డిసెంబర్ 2025

పేజీలు 14





## తాగునీటి కష్టాలు తీరుస్తున్న

# దువ్వూరు నల్లారెడ్డి ఛారిటబుల్ ఫౌండేషన్

- గ్రామ గ్రామాన తాగునీటి ట్యాంకుల ఏర్పాటు
- అత్యంత చౌకగా స్వచ్ఛమైన తాగునీరు పంపిణీ
- మరిన్ని గ్రామాలకు విస్తరిపజేస్తాం..
- తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారమే నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ లక్ష్యం దువ్వూరు బాలచంద్రారెడ్డి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్**

తాగునీటి కోసం తల్లడిల్లిన పల్లెల్లో ఇంటింటికి అందుబాటులో త్రాగునీరు అందించాలన్న సంకల్పం, దశాబ్దాలు పాటు విల విలాడిన జనం గొంతు తడపడమే లక్ష్యంగా, గొంతు తడారిన గ్రామాలకు తాగునీరు అందించేందుకు దువ్వూరు రాజగోపాల్ రెడ్డి బ్రదర్స్ తన తండ్రి దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి గ్రామ గ్రామానికి స్వచ్ఛమైన తాగునీటిని చౌకగా అందిస్తున్నారు. ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ఆందోళన చేసే పరిస్థితుల నుంచి తమ గ్రామాలలోనే అందుబాటులో స్వచ్ఛమైన తాగునీరు పుష్కలంగా లభించేలా చర్యలు చేపట్టారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ఆచరణలో అమలు చేస్తున్నారు.గ్రామ గ్రామానికి తాగునీటి సరఫరాపై పేద కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకటి కాదు..రెండు కాదు..దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలకు దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ తో పుల్‌స్టాప్ పడింది.

5 లో..



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో

# అలసత్వం వద్దు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివరాలు5లో

## ప్రతి నెల ఒకటవ తారీఖు వస్తే

# అవ్వ,తాతల్లో ఆనందం..

ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గురజాల



5 లో



# నేడు చంద్రగిరిలో గంగమ్మ జాతర

విస్తృత ఏర్పాట్లు.. భారీ బందోబస్తు..

వైభవంగా నాలుగు గంగమ్మల జాతర

వివరాలు 8లో




- పరీక్ష ఫీజులో విద్యాసంస్థల చేతివాటం
- విద్యార్థుల నుంచి లక్షల్లో అకడమిక్ కోర్సులకు ఫీజులు వసూలు

## ఇష్టారాజ్యంగా

# ప్రైవేటు విద్యా సంస్థలు

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రైవేటు విద్యాసంస్థల అరాచకాలకు అంతులేకుండా పోతోంది. ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్, టెక్నో స్కూల్స్ అంటూ పేర్లు పెట్టి ఒక్కో విద్యార్థి నుంచి లక్షలల్లో అకడమిక్ కోర్సులకు ఫీజులు వసూలు చేస్తున్నారు. అధికారులను సైతం మభ్యపెట్టి తమ పాఠశాలల వంక చూడకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రులను అప్పుల పాలు చేసి కోట్లు దోచుకుంటున్నారు. దీంతో పాటు ఇటీవల ప్రభుత్వం మార్చి 16 నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించేందుకు జిల్లాలోని అన్ని పాఠశాలలకు ఉత్తర్వులు మిగతా 2లో..

## సువర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి-సంక్షేమం రెండూ సమాన ప్రాధాన్యతతో కొనసాగుతాయి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తాం
- రెవెన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్‌శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

5 లో



# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం వద్దు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వసతిగృహాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో తరచూ చోటుచేసుకుంటున్న ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై ఆందోళన వ్యక్తం చేస్తూ తిరుపతి ఎంపీ డా.మద్దిల గురుమూర్తి లోక్‌సభలో కీలక ప్రశ్న వేశారు. గత ఏడాది కాలంలో తిరుపతి పార్లమెంటు పరిధిలోని నాయుడుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి తోపాటుగా రాష్ట్రంలో జరిగిన పలు సంఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. పరిశుభ్రత లోపం, పాడైన ఆర్‌ఓ ప్లాంట్లు, శుభ్రం చేయని నీటి ట్యాంకులు, వంటగది పరిశుభ్రత లోపం వంటి కారణాల వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్న నేపథ్యంలో ఎంపీ ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం వంటి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి సమాధానం ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన సమాచారం గురించి ప్రస్తావిస్తూ, ఇటీవల కొన్ని పాఠశాలల్లో నీరు, ఆహారం కలుషితం కావడం వల్ల విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు మంత్రి స్పష్టం చేశారు. అయితే, వారందరికీ వైద్య చికిత్స అందించి డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దినట్లు తెలిపారు. ఈ సమాధానంపై తిరుపతి ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ ఇచ్చిన సమాధానానికి భిన్నమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగక ముందే చర్యలు తీసుకొంటే సమస్య ఉండేది కాదన్నారు. ఇప్పటికీ చాలా వసతి గృహాలలో కనీస వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. తప్పులు సరిదిద్దక పోగా ఇలా కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించేలా నివేదికలు పంపుతున్నారని ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విద్యలో ప్రైవేటు ఇష్టారాజ్యం

మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. దీనిని ఆసరగా చేసుకున్న ప్రైవేటు విద్యాసంస్థలు తమ దందాను షురూ చేశాయి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రూ.125 వసూలు చేయాల్సి ఉండగా ఏకంగా రూ. 1000లు పైగా వసూలు చేస్తూ తల్లిదండ్రుల కడుపుకొడుతున్నారు. దీంతో పాటు అటెండెన్స్ తక్కువంటూ మరో రూ. 550, స్పెషల్ క్లాసులంటూ ఒక్కో విద్యార్థి నుంచి ఏకంగా నెలకు రూ. 2వేలు అధనంగా వసూలు చేస్తున్నారు. ఈ విషయంపై తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు పలుమార్లు విద్యాశాఖ అధికారులకు తెలియజేసినా పట్టించుకున్న పాపాన పోకపోవడం దారుణం. పరిస్థితి ఇలా కొనసాగితే తల్లిదండ్రులు అప్పులు పాలు కావడం తప్ప వేరే దారిలేదని ఆవేదన వ్యక్త మవుతోంది.

## ఇంటి స్థలం ఆక్రమణ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం కేశవ కు ప్పం పంచాయతీ మర్రి మానిండ్లు గ్రామంలో ఇంటి స్థలాన్ని అశోక్ రాజు దాదాపు 20 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న ప్రక్కన ఉన్న లక్ష్మణ్ రాజు స్థలాన్ని ఆక్రమించుకున్నారని వెంటనే రెవిన్యూ అధికారులు స్పందించి ఆక్రమణ కలిగించాలన్నారు. దీనిపై తాసిల్దార్ వివరణ కోరగా స్థలాన్ని పరిశీలిస్తామన్నారు.

## పీజీఆర్ఎస్ వినతుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి



**చిత్తూరుకార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందే వినతుల పై ప్రత్యేక దృష్టి సారించాలని నగర పాలక సంస్థ కమీషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించా రు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యలను సావధానంగా విని.. వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే చర్చించారు. ప్రజలు అందించిన వినతులపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎస్‌లో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ఆధ్వర్యం లో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. హెచ్ఐవి వ్యాధికి చికిత్స లేదని వ్యాధి నివారణకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారులు శివకుమార్, సులోచన రాణి, అధ్యాపకులు వెంకటలక్ష్మి, సృజన, రేవతి, భాస్కరన్, ప్రతాప్, కుమార్, చంద్రయ్య, శ్రీదేవి, ప్రధా, లత విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 94% పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజా చురుగ్గా చేపట్టారు.మండలంలో ఉదయం 5 గంటలకే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి తాసిల్దార్ నాగరాజు మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది. కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మోహన్ రెడ్డి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏటవాకిలి పంచాయతీ ప్రసన్నయ్యగారి పల్లెలో టిడిపి మండల సీనియర్ నాయకులు మోపూరు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షులు ఆనంద్, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, రెడ్డప్ప, రామాంజులు, ఆనంద, వెంకటరమణ, శివకుమార్, గంగాధర్ ,రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో లా కళాశాల విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** తమిళనాడు తిరుచ్చిలోని ధనలక్ష్మీ శ్రీనివాసన్ వర్సిటీ వేదికగా ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలలో స్థానిక అంబేద్కర్ గ్లోబల్ లా కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ పోటీలో తమ సమగ్ర న్యాయ పరిశోధన నైపుణ్యాన్ని ప్రదర్శించి "బెస్ట్ రీసెర్చర్ అవార్డు"ను సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ తిప్పా రెడ్డి, మూట్ ట్రైనర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ అతిర, అక్షయ్, కమిటీ సభ్యులు, అధ్యాపకులు ప్రతిభ చూపిన విద్యార్థులు ధరణి, యశ్వంత్, జ్ఞానిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పశుసంవర్ధకశాఖలో ఫేక్ సర్టిఫికెట్లపై విచారణ చేపట్టాలి..

### ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్రామ సచివాలయ పరిధిలోని పశుసంవర్ధక శాఖలో ఫేక్ సర్టిఫికెట్లపై విచారణ చేపట్టి, అక్రమాలను నిగ్గు తేల్చాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్నే మల్లికార్జున డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన ఎనిమల్ హస్బెండరీ పోస్టుల్లో కొంతమంది నకిలీ సర్టిఫికెట్లు తో ఉద్యోగాలు పొందారన్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి నకిలీ సర్టిఫికెట్లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నకిలీ పత్రాలతో ఉద్యోగం పొందిన వారిని తొలగించి వారి రిజర్వేషన్లలో ఉన్న షెడ్యూల్ కులాలకు నూతన నోటిఫికేషన్ విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి, పశువైద్య శాఖ మంత్రి, అధికారులను డిమాండ్ చేశారు.

## ఎస్వీజేసీలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాల, డి ఎమ్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రిన్సిపాల్ సి.ప్రకాష్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. కళాశాల నుంచి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, ఎన్‌సిసి కాడేట్స్ మహతి ఆడిటోరియం వరకు ర్యాలీగా వెళ్లి జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి కోలా కృష్ణ కిశోర్, ఎన్సిసిటిఓ.శ్రీ లోకేష్ రెడ్డి, పాల్గొన్నారు.

## నా ఆరోగ్యం నా హక్కుపై అవగాహన




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సోమవారం నా ఆరోగ్యం నా హక్కు అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ కన్సల్టెంట్, ఇన్ఫెక్షియస్ డిసీజెస్ వాసిరెడ్డి తేజ, మెడిగో హాస్పిటల్ ఎండి డాక్టర్ సుజిత్ హాజరై హెచ్ఐవి సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించారు. సమాజంలో హెచ్ఐవీ సమస్య పట్ల అవగాహన పెంచడం ద్వారా స్థానికంగా మరింత మంచి ఆరోగ్య ప్రవర్తనలను నమ్మేలా చేయడంలో తోడ్పడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఐ.వి.లలితకుమారి గారు ప్రసంగిస్తూ హెచ్ఐవీ వ్యాధి పట్ల అపోహలు, వివక్షలను తగ్గించి, ఆరోగ్య సంరక్షణ, రక్షణ చర్యలపై సమగ్ర సామాజిక అవగాహన పెంచడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని, హెచ్ఐవీ వ్యాధి దాని నివారణ పద్ధతులపై అవగాహన పెంపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.మాధవి, డాక్టర్ ఎం.పద్మావతి, డాక్టర్ బి.విశాలి పాల్గొన్నారు.

## ఘనంగా ఇంపాక్ట్ క్లబ్ ట్రైనర్ వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ టిటిడబ్ల్యు ఎస్ 259వ బ్యాచ్ వర్క్ షాప్ సోమవారం రీజనల్ ప్రెసిడెంట్ తహసునిసా బేగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను ఇంచార్జి అనిత, ఆర్ది ట్రైనింగ్ లక్ష్మీప్రసన్న, ఇంచార్జి అనిత, కో ఇంచార్జి సునీల్ కుమార్ కోఆర్డినేటర్ కుమార్ మెంటర్స్ ఉష, వనిత, కల్పన ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కదం కృష్ణమూర్తి, నేషనల్ బోర్డ్ మెంబర్ శ్రీధర్ విఠలం, ఇంపాక్ట్ క్లబ్ సెక్రటరీ ధాత్రి, ఇంపాక్ట్ ట్రైనర్స్ మునీంద్ర నాదముని, మాధవి తదితరులు ఈ వర్క్ షాప్ లో ట్రైనర్స్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈ ఎస్ ఐ హాస్పిటల్ రిటైర్డ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె శ్రీధర్ సర్జన్ హాజరై ట్రైనర్స్ కు సర్టిఫికెట్లు అందజేశారు. రెండు రోజులు కూడా జరిగిన ఈ ట్రైనింగ్ వర్క్ షాప్ లో సుమారు 22 మంది ట్రైనర్లు శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా తహసునిసాబేగం మాట్లాడుతూ ఈ శిక్షణ 28 రోజుల పాటు ఆన్ లైన్లు లో ఉచితంగా అందించామని తెలిపారు. ఆఫ్ లైన్ లో రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశామన్నారు. త్వరలో మరో బ్యాచ్ ప్రారంభిస్తామని తెలియజేశారు. పూర్తి వివరాలకు 9160091606 నంబర్ ను సంప్రదించాలని కోరారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామపంచాయతీ నందు సోమవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బిరుదుల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు, సచివాలయం సిబ్బంది ఈ సందర్భంగా పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, చత్రపతి, విజయ్, మహేష్, కేశవులు శెట్టి, సుబ్ర హ్మణ్యం, జయ రామ్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, లక్ష్మీనారాయణ, మనోహర్, రామకృష్ణ, ఆంజనే యులు, సచివాలయం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

– 37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్ జి. షణ్ముగం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పెన్షన్ లబ్దిదారులైన అవ్వ తాతలు, వికలాంగుల కళ్ళలో ఆనందం నింపడంలో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తోందని 37వ డివిజన్ బీజేపీ ఇంచార్జ్, చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షుడు జి. షణ్ముగం తెలిపారు. సోమవారం నగరంలోని స్థానిక 37వ డివిజన్ లోని వృద్ధులకు, వికలాంగులకు, దివ్యాంగులకు ఇతర పెన్షన్ లబ్దిదారులకు ఆ డివిజన్ బిజెపి ఇన్చార్జ్ జి. షణ్ముగం ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది పెన్షన్ను అందజే శారు. ఈ సందర్భంగా షణ్ముగం మీడియా తో మాట్లాడుతూ కూట మి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక పథకాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని, రానున్న రోజు లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి, స్థానిక నాయకుల తో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసానిస్తున్న పెన్షన్లు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత కల్పిస్తూ పేదలకు భరోసా కల్పించేందుకే పెన్షన్ల ప్రక్రియ చేపట్టిందని నియోజకవర్గ ఐ.టీడీపీ ఉపాధ్యక్షులు బాలాజీ పేర్కొన్నారు. సోమవారం ఉదయం మటార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మంజూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహేంద్ర,యూనిట్ సుబ్రమణ్యం ,పంచాయతి అధ్యక్షులు మురళీ,బూత్ ఇంచార్జీ లు,వీఆర్వో మదన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలి : ఎమ్మెల్సీ శ్రీకాంత్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ దైవభక్తిని కలిగి ఉండాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. కుప్పం పట్టణంలోని కొత్తపేటలో నెలకొన్న మహాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప స్వామి ఉత్సవ మహా యాగము, పంచామృత అభిషేక మహోత్సవ కార్యక్రమంలో సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆంధ్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఆయన కుటుంబానికి ఆ దైవం కృప ఎప్పుడూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్య వేడు నియోజకవర్గం అబ్జర్వర్‌గా గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం అబ్జర్వర్ గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్యని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నియమించారు. ఈ సందర్భంగా నారాయణవనం మండలం నైనార్ కండ్రిగ పంచాయతీలో సందర్శించి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించారు. 159 వ బూత్ కార్యాచరణ గురించి చర్చించారు. కార్యక్రమంలో నాయకులు మండల ప్రెసిడెంట్ గిరి, క్లస్టర్ ఇంచార్జ్ ఋగం, యూనిట్ ఇంచార్జ్ బాలసుబ్రమణ్యం, బూత్ ఇంచార్జ్ కే కోదండం, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎస్ మోహన్ రాజు, మండల సెక్రెటరీ కె రఘుపతి రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎం సుబ్బయ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు కోరారు.

## వైసీపీ నేతల విమర్శలను తిప్పికొట్టిన తెలుగు తమ్ముళ్లు

– వైకాపా అవినీతి భాగోతంపై తీవ్ర ఆరోపణలు



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు మున్సిపల్ పరిధిలో గత రెండు రోజులుగా జరుగుతున్న అధికార ప్రతిపక్ష పార్టీ నేతల విమర్శలు తారాస్థాయికి చేరుకున్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడిన అంశంపై చెలరేగిన ఈ వ్యవహారం ఇరు పార్టీల నేతల వాదోపవాదాలకు కారణమైంది. ఇలా ఉండగా శనివారం వైకాపా నేతలు చేసిన విమర్శలను తిప్పికొడుతూ తెలుగు తమ్ముళ్లు సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా తమ స్వప్రయోజనాల కోసం పాటుపడుతున్నారని విమర్శించారు. టిడిపి నేతలపై అసత్యపు ఆరోపణలు చేస్తే వాటిని తిప్పికొట్టడమే గాక వైకాపా నేతల అవినీతి భాగోతాన్ని బయట పెడతామని వారు హెచ్చరించారు. ఇకనైనా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలపై దృష్టి సారించాలి గాని ఇలాగే కొనసాగితే ఏ అంశంలోనూ తాము వెనక్కు తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు ఆర్బీసి కుట్టి, సుబ్రహ్మణ్యం, గౌడు,నాగరాజు, కృష్ణమూర్తి గౌడు,ఖాజా,రూపేష్, శ్రీధర్,మదన్, బిఆర్పికుమార్,సుబ్రహ్మణ్యం,మభాషా,చిన్నీ, కోటి, నదీం, శ్రీనివాసులు, లోకేష్, గబ్బర్ సింగ్, దైవప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందమే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే గురజాల లక్ష్యం

– ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీలో వార్డ్ ప్రెసిడెంట్ హేమావతి



**చిత్తూర్ బ్యూరో మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని వృద్ధ, వితంతు, వికలాంగు తదితర లబ్దిదారుల కళ్ళల్లో ఆనందాన్ని నింపి వారిని ఆదుకోవడమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారి కోసం ప్రతి నెల టక్కువమని ఒకటవ తేదీనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను అందిస్తుంటే ఆయన అడుగుజాడల్లో నియోజకవర్గ పరిధిలో లబ్దిదారులకు చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి రూపశిల్పి, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ లబ్దిదారుల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తున్నారని నగరపాలక సంస్థ పరిధిలోని 32 వ డివిజన్ టిడిపి అధ్యక్షురాలు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి హేమావతి పేర్కొన్నారు. సోమవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రిక గా పేరుగాంచిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని స్థానిక 32వ డివిజన్లో చిత్తూరు అభివృద్ధి ప్రదాత, డైనమిక్ శాసనసభ్యులు గా పేరుగాంచిన గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు పురపాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ నేతృత్వంలో 32 వ డివిజన్ సచివాలయ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్ ల ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం 6 గంటలకు డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వార్డు వార్డు నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిలో పరుగులు తీయిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకొని ఆయన తరహాలో చిత్తూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా మార్చేందుకు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఎలాంటి కష్టం ఎదురైనా ఆ కష్టాన్ని తన కష్టంగా భావించి తక్షణం ఆ సమస్యను పరిష్కరించేందుకు ముందుండే శాసనసభ్యునిగా చిత్తూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో చిరస్థాయి ముద్ర వేసుకున్నారని అన్నారు. ఆయన ఆదేశాల మేరకు 32 వ డివిజన్లో ప్రజల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి డివిజన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు దీపక్, శానిటేషన్ కార్యదర్శి హరికృష్ణ, సానిటేషన్ మేస్త్రి దేవా, ఏఎన్ఎం లతోపాటు పార్టీ నాయకులు త్రిమూర్తి నాయుడు, రవికుమార్ శ్రీనివాసులు, రోజా, ఇమ్రాన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ డే సందర్భంగా భారీ ర్యాలీ



**ఎస్ఆర్‌పురం, మేజ న్యూస్:** మండలంలోని గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం ఎయిడ్స్ డే సందర్భంగా ఆరుమాకులపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలాజీ చరణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ సందర్భంగా పలు నినాదాలు చేస్తూ హెచ్ఐవి పరీక్ష భవిష్యత్తుకు సురక్ష, అవగాహన చేసుకుందాం ఎయిడ్స్ ను నిర్మూలిద్దాం అను పలు నినాదాలతో చుట్టుపక్క గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కళావతి మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది హెచ్ఐవి వైరస్ వలన వస్తుందని, హెచ్ఐవి మన శరీరంలో ప్రవేశిస్తే రోగనిరోధక శక్తి తగ్గుతుందని, చికిత్స లేకుండా వదిలితే అది ఎయిడ్స్ దశకు చేరుకుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె. రూన్సీ రాణి, శ్రీనివాస్ ,కె. శోభా యమునా హెల్త్ కె. జ్యోతి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, పీడీ లోకనాథం, గ్రామస్తులు, కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయానికి నిత్య పూజ సామాగ్రి వితరణ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:**



కుమారగిరిపై వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానమునకు నిత్య పూజ సామాగ్రిని కార్వేటి నగర వాస్తవ్యులు స్వర్గీయ కుసుమ కుమారి సుభాష్ చంద్రబోస్ వారి కుమారులు, కుమా ర్తెలు స్వామి వారికి కానుకలను అందజేశారు.మొత్తం వస్తువులు 12. దాదాపుగా రూ.15000 విలువ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో స్వర్ణముఖి నది ప్రవాహంలోకి దిగిన వృద్ధుడు

– అయ్యప్ప భక్తుల సమాచారంతో అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది సహాయక చర్యలతో తప్పిన ప్రాణపాయం



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** స్థానిక స్వర్ణముఖి నదిలో మద్యం మత్తులో దిగిన వృద్ధుడు. సురక్షితంగా కాపాడిన పోలీస్, అగ్ని మాపక సిబ్బంది. స్వర్ణముఖి నదిలోకి వృద్ధుడు మద్యం మత్తులోదిగాడు అదే సమయంలో నదిలో స్నానాలు చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన డిఎస్పి చెంచుబాబు ఆధ్వర్యంలో పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఆ వృద్ధుడు స్వర్ణముఖి నది పైన ఉన్న బ్రిడ్జి కింద ఉన్న సిమెంట్ బీములు వద్ద ఇరుక్కొని పోవడంతోబయటకు తీసి నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డీఎస్పీ చెంచు బాబు వెంట నాయుడుపేట అర్బన్ సిఐ బాబి పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## బాధితురాలకు ఆర్థిక సహాయం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కురిసిన వర్షాల కారణంగా ఇల్లు కోల్పోయిన బాధితురాలు భారతికి విప్ ఎం థామస్ రూ.50వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని యనమల మంద కాలనీకి చెందిన భారతి ఇల్లు వర్షాల కారణంగా పడిపోయిన విషయాన్ని జీడీ నెల్లూరు ఎస్సీ సెల్ టిడిపి కార్యదర్శి మరకాల కుప్పం సుధాకర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

## మునేశ్వర స్వామి దేవాలయ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని మర్రిమాను వీధిలో వెలిసిన శ్రీ మునేశ్వర స్వామి దేవాలయ గోపుర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ కుంబాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం తరపున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మెన్ ప్రతాప్, కడ అడ్వైజర్ రాజకుమార్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, కౌన్సిలర్ ఎం. ఆర్. సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ వేడి, నాను తదితరులు పాల్గొన్నారు.

### నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమే మనగా చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం, వెదురు కుప్పం గ్రామ పంచాయతీ, వెదురు కుప్పం గ్రామం లో శ్రీకృష్ణ భజన మందిరం కలదు. ఈ దేవాలయం ను దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 క్రింద రిజిస్టర్ చేయ దలచినాము. ఇందుకు సంబం ధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమీషనర్ దేవాదాయ శాఖ వారి కార్యాలయము నందు 15 రోజుల్లోపు అభ్యంతరాలు తెలియ జేయగలరు.

**ఇట్లు: ఆలయ కమిటీ**
వెదురుకుప్పం గ్రామ ప్రజలు
వెదురుకుప్పం మండలం, చిత్తూరు జిల్లా.

# డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీకి 62 వినతులు

## సీఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఎపిఎస్పీడీసీఎల్ నిర్వహించిన "డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 62 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. తిరుపతిలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమం జరిగింది. సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్‌కనెక్షన్ల మంజూరులో జాప్యం, విద్యుత్ లైన్ మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు, లో-ఓల్టేజ్ సమస్య, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ అంశాలపై వారికి సిఎండి శివశంకర్ లోతేట్ సమాధానమిస్తూ వినియోగదారుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా గత నెల 24వ తేదీ వరకు వరకు మొత్తం 265 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను తెలియజేశారని, 118 సమస్యలను ఇప్పటికే పరిష్కరించామన్నారు. వాటిలో వినియోగదారుల వైపు నుంచి స్పందించాల్సిన సమస్యలు 44, విద్యుత్ శాఖ వైపు నుంచి పరిష్కరించాల్సిన సమస్యలు 52, పాలసీ మ్యాటర్ కు సంబంధించి 22 సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. సోమవారం అందుకున్న వినతుల్లో కర్నూల్ నుంచి 15, కడప 13, అనంతపురం 11, నెల్లూరు 8, శ్రీసత్యసాయి 5, చిత్తూరు 4, తిరుపతి 2, అన్నమయ్య 2, నంద్యాల నుంచి 2 వినతులు వచ్చాయన్నారు. దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను తమదృష్టికి తీసుకువస్తే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్



సంబరు: 9133331912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్(ప్రాజెక్ట్స్ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్ఆర్డి) కె.గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) కె.రామ మోహన్‌రావు, చీఫ్‌జనరల్ మేనేజర్లు పి.హెచ్. జానకి రామ్, జె.రమణాదేవి, ఎన్.శోభావాలెంటీనా, కె.ఆది శేషయ్య, యం.మురళీ కుమార్, యం, ఉమాపతి, పి.సురేంద్రనాయుడు, జనరల్ మేనేజర్లు కృష్ణారెడ్డి, రామచంద్రరావు, చక్రపాణి, సురేంద్ర రావు, భాస్కర్ రెడ్డి. జగదీష్, ప్రసాద్, వెంకటరాజు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

### - మంత్రి అనగాని, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జీవకోనలో ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పింఛన్లను పేదలకు అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 17నెలల్లో పింఛన్ల కోసం 50,763 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనకే దక్కిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదు ఏళ్లు పడితే ఎన్నికల్లో ఇచిన హామీ మేరకు పెంచిన పింఛన్‌ను బకాయిలతో కలిపి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకే దక్కిందని ఆయన అన్నారు. రాష్ట్రంపై పది లక్షల కోట్ల అప్పు వైసీపీ ప్రభుత్వం పెట్టిపోయినా ఇచ్చిన మాట ప్రకారం పింఛను ఇస్తున్నామని ఆయన తెలిపారు. తిరుపతిలోని నూట రెండు సచివాలయాల పరిధిలో పద్దెనిమిది వేల ఐదు వందల తొంభై తొమ్మిది మందికి ప్రతి నెలా ఎనిమిది కోట్లా పంతొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

### తిమ్మసముద్రంలో

# దొంగలు హల్ చల్

**వృద్దుడిని బంధించి నగదు అపహరణ, వృద్ధుడికి గాయాలు**

**రూ.50వేలు దోచుకెళ్లిన దుండగులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో మరొక సారి దొంగలు హల్ చల్ చేసారు. స్థానికంగా చికెన్ షాప్ నిర్వహిస్తున్న రామానాయుడు (68) అనే వృద్ధుడు ఇంట్లోకి ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు దొంగలు చొరబడ్డారు. చొరబడ్డ వారు రామానాయుడుపై దాడి చేసి, నోట్లో గుడ్డలుకుక్కి, కదలనీయకుండా బంధించి, అక్కడేఉన్న భీరువాను తెరిచి సుమారు రూ.50వేలను అపహరించుకెళ్లారు. దొంగలు జరిపిన దాడిలో రామానాయుడు తీవ్రంగా గాయపడ్డారు. కొంత సేపటికి కేకలు వేయడంతో అవతలి ఇంట్లో ఉన్న కొడుకు, కోడలు, స్థానికులు అక్కడికి చేరుకున్నారు. దుండగుల కోసం గ్రామం మొత్తం గాలించినా ప్రయోజనం లేక పోయింది. దీంతో భాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. రామానాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు ధర్యప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీమ్, రామ నాయుడు ఇంటిలో సాక్ష్యాలు, వేలి ముద్రలను జల్లెడ పట్టారు. త్వరలోనే నిందితులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ అన్నారు.





# ప్రజలతో మమేకమౌతున్న శంకర్ రెడ్డి

**సామాజిక పెన్షన్ పంపిణీ సజావుగా సాగేలా ప్రత్యేక చర్యలు**

**కీళ్ళపూడి, అచ్చెన్నాయుడు కండ్రిగలో పెన్షన్‌లు పంపిణీ**

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ హయాంలో, కూటమి ప్రభుత్వ పాలన



సమర్థతవంతంగా, ప్రజాసంక్షేమ సారధిగా సాగుతోందని ఆ పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు. దిత్వా తుఫాను ప్రభావంను ఎదుర్కొనేలా అధికార యంత్రాంగంతో కలిసి ముందస్తుచర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. దిత్వా తుఫాను ప్రభావం అధికంగాఉన్నప్పటికి సోమవారం పిచ్చాటూరు, నాగలాపురం మండలాల్లో పర్యటించారు. నాయకులు, కార్యకర్తలతో కలసి సామాజిక పెన్షన్‌లను అందజేశారు. సత్యవేడు నియోజక వర్గంలో సామాజిక పెన్షన్‌లు సకాలంలో పంపిణీ చేసేలాచర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సీఎం, డిప్యూటీ సీఎంలు కష్టపడుతున్నారు

**ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం**

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు**

**వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసింది**

**ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి కోసం ప్రపంచ దిగ్గజ సంస్థలతో ఒప్పందాలు ఏర్పరుచుకుని ఆర్థిక రాబడిని రాబట్టి రాష్ట్రఆర్థిక వ్యవస్థను మనఅధినాయకులు గాడిలో పెడుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. చంద్రగిరి మండలం బుచ్చినాయుడుపల్లి పంచాయతీ హరిజనవాడలో సోమవారం ఉదయం శాసనసభ్యులు పులివర్తి నాని చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం ఎంత ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. కాలనీలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చంద్రగిరి మండలంలో డిసెంబర్ నెలలో 15 నూతన పింఛన్లు మంజూరు చేసిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 100% పింఛను పంపిణీ పూర్తి చేయడానికి అధికారులు సహకరించాలని కోరారు. ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసినవారు కాబట్టే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతినెల క్రమం తప్పకుండా ఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీ చేశామని ఎమ్మెల్యే పులివర్తినాని తెలిపారు. కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన తెలిపారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గ్రామంలోని మాతమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చంద్రగిరి మండలంలో 8292 మందికి పెన్షన్లు మంజూరైనట్లు దానికోసం 3కోట్ల 41లక్షల 86వేల రూపాయలు మంజూరైం దని బుచ్చినాయుడుపల్లి పంచాయతీలో 385 మందికి రూ.15లక్షల 98వేలు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సువర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి పేద కుటుంబానికి నేరుగా వారి ఇంటివద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ అందిస్తున్న దేశంలోనే ఆదర్శ ప్రాయమైన ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం నిలిచిందని రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్‌శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో గల జీవకోన 48, 49 వార్డులలో ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య,ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీలతో కలిసి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతున్నామన్నారు. ప్రధానమంత్రి 2047 "వికసిత భారత్" లక్ష్యాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశను కూడా "సువర్ణాంధ్రప్రదేశ్"గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సీఐ సమిట్‌లో రూ.12లక్షలకోట్ల పెట్టుబడులు, 6లక్షల ఉద్యోగ అవకాశాల ప్రకటన ఒక చారిత్రాత్మక ముందడుగన్నారు. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విశాఖపట్నం జోన్, సెంట్రల్ జోన్, రాయలసీమ జోన్‌గా విభజించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా తిరుపతి కేంద్రంగా రాయలసీమ జోన్‌ను స్పిరిచువల్ టూరిజం, ఇండస్ట్రీస్‌తో అభివృద్ధి చేస్తామన్నారు. నాయుడుపేట, సూళ్లూరుపేట వంటి ప్రాంతాల్లో ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్ పరిశ్రమలను ప్రోత్సహించ నున్నట్లు తెలిపారు. తిరుపతిచుట్టుపక్కల నూతన టౌన్షిప్‌లు, కన్వెన్షన్ సెంటర్లు, టూరిజంహబ్‌లు ఏర్పాటు చేయడానికి క్యాబినెట్ ఆమోదం కూడా లభించినట్లు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజలకు హ్యాపీ, హెల్తీ, వెల్తీ వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో మొత్తం 2,62,108 మంది పెన్షన్లకు గాను 112 కోట్ల 69 లక్షల 33వేల 500 రూపాయలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, డిఆర్‌డిఎ పిడి శోభన్‌బాబు, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ, యాదవ్, మాజీ ఎమ్మెల్యే పనబాక లక్ష్మి, హస్తకళల చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, నాయి బ్రహ్మణ చైర్మన్ రుద్రకోటి సదాశివం, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊక విజయకుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్‌సి.మునికృష్ణ, కార్పొరేటర్లు అన్నా అనిత, దూది కుమారి, నరసింహాచారి, ఎస్.కె.బాబు, నరేంద్ర, వరికుంట్ల నారాయణ, తహసీల్దార్. సురేష్‌బాబు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్.** పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీ దారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్‌తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణ కుమారి, కలెక్టరేట్ ఏవో వాసుదేవన్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



# ఎస్పీడబ్ల్యులో ఘనంగా గీత జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత జన్మదిన సందర్భంగా పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గీతా జయంతిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ భగవద్గీత పారాయణం వలన ధ్యానం, ఓర్పు, నేర్పు అనేకసమస్యలకు పరిష్కారమవుతాయన్నారు. శ్రీకృష్ణుడు అర్జునునికి వేదజ్ఞానం సారాన్ని బోధిస్తూ జీవిత అంతిమలక్ష్యం గురించి అతనికి జ్ఞానోదయం చేసిన శుభప్రదమైన రోజుని తెలియజేశారు. ప్రతి మనిషి దైనందిన జీవితంలో భగవద్గీత పారాయణం తప్పనిసరని, ముఖ్యంగా టీటీడీ సంస్థలో చదువుతున్న విద్యార్థినులు భగవద్గీత లోని శ్లోకాలు ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. తిరుపతి ఇస్కాన్ నుంచి చంద్రబాబు, విష్ణు ప్రియులు విద్యార్థినులకు కురుక్షేత్ర యుద్ధంలో శ్రీకృష్ణుడు అర్జునుడికి అందించిన తాత్విక బోధనలను ఆచరిస్తే భక్తిధర్మం నిస్వార్థ చర్యవైపు నడిపిస్తాయని పలుశ్లోకాలతో ఉదాహరణల తో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి నెల ఒకటవ తారీఖు వస్తే అవ్వ,తాతల్లో ఆనందం

**పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతినెల 1వ తేదీ వస్తే అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం కనిపిస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఎమ్మెల్యే సోమ వారం చిత్తూరు నగరపాలక పరిధిలో 20వ వార్డు కాజూరులో ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను స్థానిక ప్రజాప్రతినిధుల తో కలిసి పలువురు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పింఛన్ సొమ్ములు తీసుకున్న పలువురు వృద్ధులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ సొమ్ములు రూ.వెయ్యి పెంచి రూ.4వేలుగా ఇస్తున్నామన్నా రు. దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛను సొమ్ములు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభు త్వానికే దక్కుతుందన్నారు. స్థానికంగా ప్రజలతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించా లని అక్కడికక్కడే అధికారులకు సూచించా రు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, కార్పొరేటర్ అశోక్, భాజపా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ కాజూరు బాలాజీ, తెదేపా నగర, మహిళా విభాగం నాయకులు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కన్వీనర్ కోటా సీట్లు భర్తీ చేయరా..?

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ లా కాలేజీలో కన్వీనర్ కోటా కింద సీట్లు పొందిన విద్యార్థులను చేర్చుకు నేందుకు కళాశాల యాజమాన్యం నిరాకరి స్తోందని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వక్తం చేశారు. కన్వీనర్‌కోటా కింద సెల్ఫ్ రిపోర్టింగ్ ఇవ్వడానికి సోమవారం కళాశాలకు విచ్చేసి సుమారు 30మంది విద్యార్థులకు నిరాశ ఎదురైంది. కళాశాలల్లో ఇప్పటికే సీట్లు భర్తీ అయ్యాయని యాజమాన్య వర్గాలు చెప్పడం తో కన్వీనర్ కోటా కింద సీట్లు పొందిన విద్యార్థులు అవాక్కయ్యారు. మిగిలి సీట్లను తమిళనాడు విద్యార్థులు లక్షలకు కళాశాల యాజమాన్యం అమ్ముకునేందుకే ఇలాంటి పన్నాగం పన్ని కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయడంలేదని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా యి. రాయలసీమలోని పలు జిల్లాల నుంచి సీట్లకోసం విచ్చేసి విద్యార్థులు సోమ వారం కళాశాల యాజమాన్యాన్ని నిలదీసిన ఫలితం లేకపోవడంతో కళాశాల లోనే విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేశారు.



**విద్యార్థి సంఘాలు ఆరోపణ అవాస్తవం...** కన్వీనర్ కోటా కింద లా కళాశాలలో సీట్లు కేటాయింపు ప్రక్రియను ప్రారంభించామని అంబేద్కర్ లా కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావాలని ఉద్దేశం పరోకంగా కొంతమంది సీట్లు కేటాయించడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆన్లైన్ ద్వారా కన్వీనర్ కోటాలో సీట్లు అలాట్ఐనా విద్యార్థులు ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని సూచించారు. సీట్లు కేటాయించినచో తనకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# తాగునీటి కష్టాలు తీరుస్తున్న దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్

(మొదటిపేజీ తరువాయి)

వివరాల్లోకి వెళ్తే.. విభిన్న నైసర్గిక స్వరూపం కలిగిన చిట్టమూరు మండలంలోని 23 తీరప్రాంత గ్రామాల వారు దశాబ్దాలుగా త్రాగునీటి కోసం పడరానిపాట్లు పడ్డారు. చలముల్లో నీటిని బిందెల్లో తెచ్చుకుని చిల్లగింజలు వేసుకుని కాచి చల్లార్చి తాగిన దుస్థితిని గడిపిన వారికి 2000 సంవత్సరంలో రాజీవ్ టెక్నాలజీ స్కీం పైప్‌లైన్ ద్వారా వచ్చే తాగునీరే ఆధారమైంది. నాటి నుండి పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో దశాబ్దాల పాటు సక్రమంగా అందని రాజీవ్ టెక్నాలజీ స్కీంతో ఎదుర్కొన్న తాగునీటి కష్టాలు అన్ని ఇన్ని కావు.వారానికి ఒకసారి నీరు వచ్చిన రోజు ఇంట్లో లేకపోతే ఇక అంతే సంగతులు. తాగునీరు తెచ్చుకోవాలంటే కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వచ్చేది. క్యాన్ నీళ్లు కావాలంటే 20 నుంచి 30 రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి. కూలీ ద్వారా జీవనం సాగించే సామాన్యులకు డబ్బులు ఇచ్చి నీళ్లు కొనలేని దుస్థితి. ఇదంతా తీర ప్రాంత వాసుల కన్నీటి వ్యథ.ఏళ్ళ తరబడి తాగునీరు కోసం కష్టాలు పడిన వారి బాధను దువ్వూరు బాలచంద్రారెడ్డి తండ్రి పేరుతో నెలకొల్పిన దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ తీర్చనుంది. ప్రస్తుతం నల్లారెడ్డి ఫౌండేషన్ మండలంలోని తీరప్రాంత గ్రామాలైన పేరంటాలమిట్ట, కోగిలి, సోమ సముద్రం, కొక్కుపాలెం, మల్లాం, పల్లంపర్తి,చిట్టమూరు బీసీ,ఎస్సీ కాలనీల వారికి వరంగా మారింది. ఇంటింటికీ తాగునీరు అందించాలనే లక్ష్యంతో గ్రామ గ్రామాన ప్లాస్టిక్‌ట్యాంకులు ఏర్పాటు చేసి,సామాజిక సేవా కార్యక్రమా లకు నిలయమైన బాలచంద్రారెడ్డి ఎస్టేట్ ను కేంద్రంగా చేసుకుని స్వచ్ఛమైన తాగునీటిని ట్యాంకర్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో నెలకొల్పిన ట్యాంకులకు నింపి, ఐదు రూపాయలకే క్యాన్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లోని ప్రతి ఇంటికి ప్రత్యేకంగా తయారు చేసిన కార్డును చౌకగా అందజేసి తద్వారా తాగునీటిని పంపిణీ చేస్తున్నారు. దీంతో వారంతా ఇప్పుడు తమఇంట్ల వద్దే మంజూరు చేసిన కార్డు ద్వారా తాగునీరు పట్టుకుంటున్నారు. దశాబ్దాలుగా తాగునీటి కోసం తాము ఎదు ర్కొన్న బాధలు, ఇబ్బందులు తీర్చిన నల్లారెడ్డి ఫౌండేషన్ కు కాలనీల వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. మరిన్ని గ్రామాలకు ఫౌండేషన్ ద్వారా తాగు నీరు అందించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు బాలచంద్రారెడ్డి తెలిపారు. మెరుగైన రోడ్డు సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని తీర గ్రామాలకు తాగునీరు అందించేందుకు ఆలస్యమయిందని తెలిపిన ఆయన తాగునీటి సమస్య ఎదు ర్కొంటున్న ప్రతి గ్రామానికి తాగునీరు అందించడమే లక్ష్యంగా నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ పనిచేయనున్నట్లు కూడా తెలిపారు. తాగునీటికి దశాబ్దాలు పాటు విలవిలాడిన జనం గొంతు తడపడమే కాదు,ఆపదలో ఆప్తుడుగా, ఆత్మీయుడుగా, అన్నా అంటే తోడుగా, మంచి పాలనా దక్షుడుగా, అసాధ్యం అనుకున్న పనులను సాధ్యం చేసి,అనితర సాధ్యమైన విజయాలు సాధించి నిరూపించిన ఆయన, నీటి వనరులే ప్రగతికి సిరులని నమ్మిన ఏకైక మానవతా మూర్తి,నిస్వార్థ ప్రజా సంక్షేమ నిరతుడు, విధాత,భావి ప్రగతి ప్రధాత, గొంతు తడారిన గ్రామాలకు అపర భగీరథుడు, అందరివాడుగా పేరు సంపాదించుకుని సేవలందిస్తున్న దువ్వూరు రాజగోపాల్ రెడ్డి బ్రదర్స్, దువ్వూరు నల్లారెడ్డి చారిటబుల్ ఫౌండేషన్ సేవలు చరిత్రలో పేరును సుస్థిరం చేసుకొనున్నాయని ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఒక వ్యక్తి సంకల్పం తాగునీటి కోసం అల్లాడుతున్న వందలాది కుటుంబాలకు చౌకగా స్వచ్ఛమైన తాగునీరు అందించి నిరూపించిన అపర భగీరథుడిగా బాలచంద్రా రెడ్డి సేవలూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నాయి.

## శ్రీరామలో క్లైమేట్ రిసైలైంట్ సప్లై చైన్స్ పై సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "క్లైమేట్ రిసైలైంట్ సప్లై చైన్స్" అంశంపై సోమ వారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లక్నోకి చెందిన ప్రొఫెసర్.డా.యెస్.వెంకట రమణ య్య ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా సరఫరా వ్యవస్తను ఎలా బలోపేతం చేసుకోవాలి, వాతావరణ సంక్షోభం సంబవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో అన్న అంశంపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం. రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం.అరవిందుకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు, విభాగాధిపతి డా.వాసు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెలలో శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 06, 13, 20, 27 తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం. సాయంత్రం 5.30 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. డిసెంబర్ 04న కార్తీక దీపోత్సవం సందర్భంగా అష్టోత్తర కలశాభిషేకం, తిరువీధి ఉత్సవం రద్దు. డిసెంబర్ 08న పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం, సాయంత్రం 5.30 గం.లకు స్వామివారు పుష్కరిణికి వేంచేపు చేస్తారు. డిసెంబర్ 16న ధనుర్మాసం ప్రారంభం. డిసెంబర్ 19న ఉదయం 09.00 గం.లకు అమావాస్య, సరస్ర కలశాభిషేకం, రాత్రి 7.00 గం.లకు హనుమంత వాహనంపై స్వామి వారు భక్తులను అనుగ్రహించనున్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం.

## ముస్లిం ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా కబీర్ ఎన్నిక

**యాదమరి, మేజర్‌న్యూస్:** అఖిల భారత ముస్లిం పస్మంద ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులుగా వైఎస్సార్సీపీ సీనియర్ నేత కబీర్ భాష ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాదులో ఇటీవల జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.



జాతీయ అధ్యక్షులు ఆద్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కబీర్ చేసిన సేవలను గుర్తించి, జాతీయ స్థాయిలో ఆ సంస్థను ముందుకు నడిపించే భాధ్యతలను అప్పగించారు. కాగా గత కొంత కాలంగా సంస్థలో వివిధ హోదాల్లో పనిచేసిన కబీర్ ,పస్మండ ముస్లింలోని వెనుకబడిన వర్గాల విద్య, సామాజిక, రాజకీయ సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ భాధ్యాటుతమైన పదవికి న్యాయం చేస్తానని కబీర్ అన్నారు .పస్మడ ముస్లింల సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కబీర్ ఎన్నిక పట్ల మాజీ ఎమ్మెల్యే డా.సునీల్, జడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షులు కొనాపల్లి మనోహర్, మండల వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## పేదల సేవలో కూటమి ప్రభుత్వం

**– ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదల పాలిట వరం**
**–మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు**



**శాంతిపురం మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా పేదలకు భరోసాని కల్పిస్తుంది అని టీడీపీ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శాంతిపురం మండలంలో శివరామపురం,కొలమడుగు,వి కొత్తూరు,సిద్ధారెడ్లపల్లి గ్రామాలలో సోమవారం ఉదయం 7 గంటల నుండి సచివాలయ సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఆప్యాయంగా పలకరిస్తూ తన చేతుల మీదుగా పెన్షన్ నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్ధులు, వితంతులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, డయాలసిస్ పేషంట్ల కు 10 వేలు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వారికి 15 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని పేర్కొన్నారు. పేదల సేవలు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ద్వారా అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పేద ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని తెలిపారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**తవణంపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తవణంపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తవణం పల్లెలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం జరిగింది ఈ సందర్భంగా తవణంపల్లి పురవీధులలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పై అవగాహన ర్యాలీ మానవహారం నిర్వహించి ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అంటించుకొనే వ్యాధి కాబట్టి ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కలిగించాలి ఎయి డ్స్ నిర్మూలిద్దాం ఎయిడ్స్ వద్దు కండోమ్ ముద్దు ఎయిడ్స్ ఎలా వస్తుంది ఎలా రాదు దాని లక్షణాలు నివారణ మార్గం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మోహన వేలు, డాక్టర్ కేశవ నారాయణ వైద్య హెల్త్ సూపర్వైజర్ సుబ్ర మణ్యంరెడ్డి ఆరోగ్య సిబ్బందులు ఏం .ఎల్‌హెచ్‌పిలు ఏఎన్‌ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బాలకృష్ణ నాయక్**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.బాలకృష్ణ నాయక్ పిలుపునిచ్చారు. హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఆరోగ్యంగా ఉండేందుకు పౌష్టికాహారం అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహతి ఆడిటోరియం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పుట్టబోయే శిశువులకు వ్యాధి సోకకుండా నెవిరిపిన్ సిరప్ వినియోగం అవసరమని సూచించారు. హెచ్ఐవి నిర్మూలనకు జిల్లా వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. 1988లో ఎయిడ్స్ మొదట గుర్తించబడినప్పటి నుంచి ప్రతి డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది నినాదం "హెచ్ఐవి కోసం పరీక్షించుకోండి, హెచ్ఐవి సమాచారం తెలుసుకోండి %–% సురక్షితంగా ఉండండి" అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి బాధితులకు సంఘీభావం గా ర్యాలీ ని జండా ఊపి ప్రారంభించినారు ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆఫీసు నుండి మహతి ఆడిటోరియం వరకు జరిగినది . అనంతరం అవగాహన కార్యక్రమం జరిగినది, ఈ కార్యక్రమంలో ఉత్తమ పని తీరును కనబరిచిన సిబ్బంది కి ,వైద్యులు, ఐసీటీసీ%–%ఏఆర్టీ కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు మెమెంటోలు అందజేసి సత్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ .బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వైద్యుల సూచనల ప్రకారం మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. ,హెచ్ఐవి సంబంధిత పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ఏవైనా సమస్యలు ఎదురైనా వెంటనే అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లా లేప్రసి, ఎయిడ్స్ టిబి నివారణ అధికారి డాక్టర్. శైలజ మాట్లాడుతూ జిల్లాలో మారుమూల గ్రామాల్లో కూడా అవగాహన కార్యక్రమాలు మరింత బలంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. రాధ, ఎస్ వి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. రవి ప్రభు, దిశ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు నర్సింగ్ స్టూడెంట్స్ పాలొగ్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహనే ప్రధాన ఆయుధం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడిపాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీఎన్ఆర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సంధ్య విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి మార్గాలు, జాగ్రత్తలు, సమాజంలో వ్యాధిపై ఉన్న అపోహలను వివరించారు. డాక్టర్ సంధ్య మాట్లాడుతూ "ఎయిడ్స్ గురించి భయపడాల్సిన అవసరం లేదు. సరైన జాగ్రత్తలు, నిరంతర పరీక్షలు, భద్రమైన జీవన శైలి ఉంటే వ్యాధిని పూర్తిగా నియంత్రించవచ్చు" అని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి మాట్లాడుతూ "మా విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా సమాజంపై ప్రభావం చూపే విషయాల్లో కూడా ముందుండాలన్నారు. పోస్టర్ ప్రదర్శనలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, ఓపెన్ డిస్కషన్ లతో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య కేంద్ర సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామచంద్ర, డాక్టర్ల బృందం చంద్రశేఖర, అధ్యాపకులు అర్జున్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే జనవాణి ధ్యేయం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని జనసేన కార్యాలయం నందు నియోజకవర్గ జనవాణి కార్యక్రమాన్ని సోమవారం నియోజకవర్గ నాయ కులు కోలా సోమశేఖర్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలా సోమశేఖర్, పుంగనూరు డిసిసిబి చైర్మన్ పగడాల రమణ ,పిఓసి చిన్న రాయల్ ,జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు ఆవులచైతన్య, పట్టణ అధ్యక్షులు గాజుల నరేష్ మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ఆదర్శంగా చేసుకుని వారి ఆదేశాల మేరకు జన వాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నియోజకవర్గ కేంద్రమైన పుంగనూరు నందు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజలకు కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. మదనపల్లి ను జిల్లాగా ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.పార్టీ కార్యాలయం వద్ద సీఎం, డిప్యూటీ సీఎం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణికంత,పట్టణ నాయకులు నందు, భార్గవ్, మండల నాయకులు సుబ్రమణ్యం, పాముల హరి, రవి, వెంకటస్వామి , చౌడేపల్లి మండల నాయకులు కాలేశా, చరణ్, శ్రీకాంత్ , రొంపిచర్ల మండల అధ్యక్షులు రెడ్డి శేఖర్, జిల్లా కార్యదర్శి జావేద్ భాష ఏఎంసి డైరెక్టర్ రెడ్డీ శివ తదితరులు పాల్గొన్నారు.

## పేదల్ల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

**– నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ**



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే సీఎం నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ తాతలు , వికలాంగుల్లోను, ఒంటరి మహిళల్లోనే ముఖంలో వఆనందం చిరునవ్వు చూడాలన్న లక్ష్యంతో పెన్షన్ 2 వేల రూపాయల నుంచి 4 వేల రూపాయలు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉమ్మడి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ ఆనంద వ్యక్తం చేశారు. సోమవారం నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ మాట్లాడుతూ అవ్వ,తాతలను ఆర్థికంగా ఆదుకోవడం కోసం కూటమి ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో క్రమం తప్పకుండా ప్రతి నెల 1వ తేదీన సామాజిక పింఛన్లు అందించడమే కాకుండా, పింఛన్ మొత్తాన్ని పెంచిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్.రఫీ తెలియజేశారు.ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లతో పేదల జీవితాల్లో వెలుగులు వికసిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సంగీత, తదితరులు, పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ పై అవగాహన ర్యాలీ



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ వ్యాధి నియంత్రణ పై ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ వినయ్ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి దద్దాల వారి పల్లి వరకు ర్యాలీ నిర్వహించి, మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ మాట్లాడుతూ అసురక్షితమైన శృంగారం ద్వారా, కలుషితమైన సిరంజిలు, సూదులు, ఎయిడ్స్ వ్యాధి కలిగిన తల్లి నుండి బిడ్డకు ఎయిడ్స్ వ్యాధి వస్తుందన్నారు. ఎయిడ్స్ పరీక్షలు అందరూ చేసుకోవాలని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు ఏ ఆర్ టీ మందులు ఉచితం గా ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. ఐసిటిసి (ఇంటిగ్రేటెడ్ కౌన్సెలింగ్ అండ్ టెస్టింగ్ సెంటర్) హెచ్ఐవీ, ఎయిడ్స్ కోసం కౌన్సెలింగ్ సెంటర్స్ ఎక్కడ ఉన్నాయో అక్కడ మాత్రమే ఈ మందులు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ అమ్మణ్ణి, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, ఎం ఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే భాను



**నగరి, మేజర్ న్యూస్:** నగరి నియోజకవర్గంలో పండుగలా ఎన్. టి.ఆర్ భరోసా పెన్షన్‌ల కార్యక్రమం నింద్ర మండలం చవరం బాకం గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్‌లు అందజేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్. రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు చేపట్టిన పెన్షన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పెన్షన్లు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని సి ఆర్ కండ్రిగ గ్రామంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్ ఆదేశాల మేరకు పొలిటికల్, వ్యక్తిగత కార్యదర్శి అనిల్ సోమవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా వెదురుకుప్పం పంచాయతీ గుండుపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన మురళి, పచ్చికాపలంలో క్లస్టర్ ఇంచార్జ్ కోనేరు చంగల్రాయిరెడ్డి, ఆళ్లమడుగులో చవట గుంట సింగిల్విండో అధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేదిక్‌లో ఎయిడ్స్‌పై అవగాహనర్యాలీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అకాడమిక్ డీన్ ఆచార్య గోళి సుబ్రహ్మణ్యశర్మ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ విభాగ డీన్ డా.ఉమేష్, ఎన్ఎస్ఎస్ సహ సంయోజకులు డా.నీలకంఠం డా.భరత శేఖరా చార్యులు, పీఆర్ఓ డా.టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**తడ, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ మరియు సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశానుసారం,తడ మండలం కాదలూరు గ్రామ పంచాయతీ 267 బూత్ కన్వీనర్, ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ తడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్కతొట్టి చెంచురామయ్య సచివాలయ సిబ్బందితో కలిసి ఉదయం 6 గంటలకే ప్రతీ గడపకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఈ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు

## ఉరి వేసుకుని బాలిక ఆత్మహత్య



**తడ, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కారూరు గ్రామంలో ఓ బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన తల్లిదండ్రులకు నిరాశ కలిగించింది. పోలీసుల వివరాల మేరకు కారూరు గ్రామంలో నివాసముంటున్న కుమార్ బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు కుమారుడు నవీన్ రాజు, కుమార్తె చిత్ర (16) ఉన్నారు. చిత్ర తమిళనాడు ఆరంబాకంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. బాలిక నిత్యం సెల్‌ఫోన్ చూస్తుండడంతో ఫోన్ చూడడం మాని చదువుకోవాలని తండ్రి మందలించడంతో ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం పూట సెల్ ఫోన్ చూడకుండా చదువుకోవాలని చెప్పి తండ్రి పనికి వెళ్లిపో యాడు. కుమారుడు నవీన్ రాజు బయటకు వెళ్ళగా తల్లి పక్క వీధిలో ఉన్న దుకాణంలో సరు కులు కొనుక్కోవడానికి వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో చిత్ర చీరతో ఉరి వేసుకుంది. కొంతసేపటి తర్వాత వచ్చిన నవీన్ రాజు ఇంటికి గడి పెట్టి ఉండటంతో కిటికీలోనుంచి చూడగా ఉరివేసుకొని వున్న చెల్లిని చూసి పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి లోనికి వెళ్లారు. కొన ఊపిరితో ఉన్న చిత్రను సమీపంలోని శ్రీ సిటీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చెన్నైకు తీసుకెళ్లగా చిత్ర మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, యూత్ రెడ్ క్రాస్ క్లబ్ సంయుక్తంగా "ఎయిడ్స్ వ్యాధికి మందు లేదు నివారణ ఒక్కటే మార్గం" అని నినదిస్తూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల, అధ్యాపకులు ఎయిడ్స్ వ్యాధి నిర్మూ లనకు కృషి చేస్తామని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సమిష్టిగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీ సర్, యూత్ రెడ్ క్రాస్ క్లబ్ కోఆర్డినేటర్ ధనంజయ రెడ్డి, అధ్యాపకులు లతా, సుబ్బారావు, హరిబాబు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జీవకోనలో ఇంచార్జీ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక బాధ్యతతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పింఛన్లను పేదలకు అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. 17నెలల్లో పింఛన్ల కోసం 50,763 కోట్లు ఖర్చు చేసిన ఘనత మనకే దక్కిందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రెండు వేల నుంచి మూడు వేలకు పెంచేందుకు ఐదు ఏళు పడితే ఎన్నికల్లో ఇచిన హామీ మేరకు పెంచిన పింఛను ను బకాయిలతో కలిపి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లకే దక్కిందని ఆయన అన్నారు. రాష్ట్రంపై పది లక్షల కోట్ల అప్పు వైసీపీ ప్రభుత్వం పెట్టిపోయినా ఇచ్చిన మాట ప్రకారం పింఛను ఇస్తున్నామని ఆయన తెలిపారు. తిరుపతిలోని నూట రెండు సచివాలయాల పరిధిలో పద్దెనిమిది వేల ఐదు వందల



తొంభై తొమ్మిది మందికి ప్రతి నెలా ఎనిమిది కోట్లా పంతొమ్మిది లక్షల తొంభై వేల రూపాయలు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.

## హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు : డిఎస్పీ చెంచుబాబు



**తడ, మేజర్‌న్యూస్:** మండల సమీపంలోని చేనుగుంట గ్రామం వద్ద నవంబర్ 26 వ తేదీన జరిగిన ఓ హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ, తడ ఎస్సై కె కొండప్ప నాయుడు అండగుండాల సమీపంలోని చేనుగుంట రోడ్డు పక్కన శివాలయం, సకల దేవతల గుడి వద్ద ఆదివా రం అదుపులోకి తీసుకున్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయుడుపేట డిఎస్పి జి చెంచు బాబు మాట్లాడుతూ చేనుగుంట గ్రామ పరిధిలోని జాతీయ రహదారి-16 చెన్నై వైపు వెళ్లే రోడ్డు మార్జిన్‌లో కోగిలి రామయ్య స్థలంలో బీహార్ రాష్ట్రానికి చెందిన సహమద్ అలీ పంచర్ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. గత నెల నవంబర్ 26వ తేదీన సాయంత్రం చేనుగుంట గ్రామానికి చెందిన మీజూరు ప్రతాప్ తన సైకిల్ తీసుకుని వెళ్లి సహమద్ ఆలిని రిపేర్ చేయమని అడగగా మృతుడు ఇక్కడ లారీలను మాత్రమే రిపేరు చేస్తాము సైకిళ్ళను రిపేరు చేయమని చెప్పడంతో నాందితడు అతనితో గొడవ పెట్టుకుని ఇనుపురాడుతో, సిమెంటు ఇటుకలతో కొట్టి తీవ్ర గా గాయపరిచి అటుగా వెళ్తున్న కోగిలి రామయ్యను కూడా సిమెంట్ ఇటుక రాయితో తలపై కొట్టి గాయపరిచి పారిపోయాడు. సహమద్ ఆలీని నెల్లూరు నందు మెడికవర్ ఆసుపత్రిలో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ నవంబర్ 28వ తేదీ మృతి చెందాడు దీంతో నిందితుడిపై కేసు నమోదుచేసి సకాలంలో అరెస్టు చేసి సూళ్లూరుపేట కోర్టులో సోమవారం హాజరు పరిచారు. కోర్టు అతడికి రిమాండ్ విధించిందని డిఎస్‌పి తెలిపారు. త్వరగా నిందితుడిని అరెస్టు చేసిన సూళ్లూరుపేట సీఐ ఎం మురళీకృష్ణ, తడ ఎస్సై కెకొండప్ప నాయుడు, వారి సిబ్బందులను జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, నాయుడుపేట డిఎస్పి జి సెంచుబాబు అభినందించారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా డిగ్రీ పీజీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.నారాయణమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎయిడ్స్ పై సమాజానికి అవగాహన కల్పిం చడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎయిడ్స్ వంటి మహమ్మారి హెచ్.ఐ.వి వైరస్ వలన సంక్రమిస్తుందన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఎయిడ్స్‌గా పరిణమిం చకుండా అడ్డుకోవచ్చు అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ కృష్ణవేణి, ఎన్ఎస్ఎస్ అధికారిణి డాక్టర్ దివ్యవాణి మాట్లాడుతూ హెచ్ఐవి నివారణకు కొత్త సిరంజీలను వినియోగించడం శ్రేష్టకరమన్నారు. సురక్షితమైన వైవాహిక జీవితం వలన ఎయిడ్స్ నుంచి రక్షణ పొందవచ్చు అన్నారు. అనంతరం విద్యార్థులు మానవహారం చేపట్టారు. ర్యాలీగా వెళ్లి అందరికీ అర్థమయ్యేలా స్లోగన్లు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి డా.కస్తూరి, డా.యామిని, డా.పద్మావతి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ కొండమల్లీ శ్వర స్వామికి అభిషేకం పూజలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికిసోమవారం అభిషేకం పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన ఫోరం పర్ అంగన్వాడీ యూనియన్



**పలమనేరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా రూపాంతరం చెందడానికి జీవోను విడుదల చేసినందుకు రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఫోరంపర్ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ పలమనేరు ప్రాజెక్టు కమిటీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. అందులో భాగంగా సోమవారం పట్టణంలోని స్థానిక కార్యాలయం నందు నాగరత్న అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరంపర్ అంగన్వాడి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సరస్వతి మాట్లాడుతూ... మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్పు చేసినందుకు సంతోషంగా ఉందని అయినా ప్రస్తుతం ప్రమోట్ అయిన వారికి ఆయాలు ఏర్పాటు చేయాలని అన్ని అంగన్వాడి సెంటర్లకు ప్రభుత్వమే ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయాలన్నారు. చిలకమ్మా, సరస్వతి, సుబ్బమ్మ, నాగరత్న మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేశారని దానివలన తమ కుటుంబాలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందలేక ఇబ్బందులు పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నాభిషేకం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** నగరం చెరువు సుద్దగుంట సమీపంలో వెలసిన శిష్ట సౌందర్య వల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో



స్వామివారికి లిఅభి షేక పూజలు, గాజుల కండ్రిగ గ్రామానికి చెందిన బాలరాజు పురుషోత్తం రాజు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం మేలపూడి మలర్ తులసి రెడ్డి, రాజ్ కుమార్, కార్తీక్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, ఉపాధ్య క్షులు కృష్ణ స్వామి రాజు, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, సుబ్బరాయల్ యాదవ్,పూజారులు రవిచంద్రన్, సుమన్, భక్తులు బాలరాజు, లోకరాజు, నాగయ్య, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తరహాలో టీటీడీ ఇతర ఆలయాలల్లో అన్నప్రసాదాలు పంపిణీ

## టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల తరహాలో టిటిడి పరిధిలోని ఇతరఆలయాలలో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచికరంగా, నాణ్యంగా అందించాలని టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడిలో జరుగు తున్న అభివృద్ధి పనులపై టిటిడి పరిపాలనా భవనం లోని ఈఓ ఛాంబర్‌లో సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఓ మాట్లాడు తూ టిటిడి ఆధ్వర్యంలోని ఆలయాలలో అన్న ప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్నప్రసాదాల పంపిణీ పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టిటిడి ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలపై రోజు వారి నివేదికను తయారు చేయాలన్నారు. టిటిడిలో ఇంకనూ ఎవరైనా అన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్య కొరకు నివేదిక తయారు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రాక ఆలయాలకు, ఇతర ఆలయాలకు ఏఏ ఆలయాలకు వేదపారాయణదారు లను నియమించాలి, ఎంతమంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు.టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చేసమావేశానికి నివేదించాలని సూచించారు. పోటు వర్కర్ల పేర్ల స్థానంలో ముఖ్య పాచిక, పాచిక పేర్లను మార్చాలని టిటిడిబోర్డులో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటువర్కర్ల పేర్లను మార్చే ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. టిటిడిలోని అర్బన్ డెవలప్‌మెంట్ సెల్ ను పటిష్ట పర్చేందుకు వీలుగా తగిన సిబ్బందితో కార్యాచరణ సిద్ధం చేయాలని చీఫ్‌ఇంజినీర్‌ను ఆదేశించారు. శ్రీనివాస కళ్యా ణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా (క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్) ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కళ్యాణం సమాచారం అందడం వలన ఎక్కువ మంది పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతారని చెప్పారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీ వేంక టేశ్వర ఆలయవిస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయంతో పాటు ఇకపై నిర్మించనున్న కళ్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, ఎఫ్.ఏ అండ్ సీఏఓ ఓ.బాలాజీ, సీఈ టివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# నేడు చంద్రగిరిలో గంగమ్మ జాతర

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి పట్టణంలో గంగ జాతర వైభవంగా మంగళవారం నిర్వహించేందుకు గ్రామస్తులు విస్తృత ఏర్పాట్లు చేశారు. నాలుగు గంగమ్మల జాతరను వైభవంగా నిర్వహించి అమ్మవారికి భక్తిశ్రద్ధలో పూజలు నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన బాధ్యత చర్యలు చేపట్టారు. పట్టణంలో రంగురంగులు, మేర మెట్లు కొలిపే విధంగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి పట్టణం పాతపేటలోని దిగువవీధి, ఆకుతోటవీధి, కొత్తపేటలోని జమండ్లవీధి, దాసరి వీధిల లో గంగమ్మ జాతర మంగళవారం రాత్రి వైభవంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం వరకు నిర్వహించనున్నారు. గ్రామ పినపెద్దలు పాశాల సతీష్ కుమారెడ్డి, విరుపాక్షి శంకరరెడ్డి, మొక్కల చంద్రశేఖర్ , నామాల శ్రీనివాసులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యుత్ దీపాలంకరణ చేశారు. సోమవారం గంగమ్మ ప్రతిమలను తయారు చేయడానికి స్వర్ణముఖి నదిలో మట్టిని తీసుకొని వచ్చారు. చంద్రగిరి పట్టణంలో మూడు రోజుల ముందునుంచే జాతర వాతావరణం నెలకొంది.

**భారీ భద్రత....** గంగమ్మ జాతరలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ భద్రత ఏర్పాటు చేస్తు న్నట్లు సిఐ సురేష్ కుమార్ తెలిపారు. వంద మంది పోలీసుల ను ఏర్పాటు చేశామన్నా రు. జాతరలో ఎలాంటి అవక తవకలు అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా తగుచర్యలు తీసుకోవాలని సీఐను ఏఎస్పీ రవి మనోహర్ ఆచారి ఆదేశించారు.





# ఇద్దరు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష



**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కో ముద్దాయికి 3లక్షల చొప్పున జరిమానావిధించి తిరుపతిస్పెషల్ ఆర్ఎస్ఎస్ కోర్ట్ జడ్జ్ ఏ.నరసింహమూర్తి శిక్ష విధించారు. చిత్తూరు జిల్లా, సదుం మండలానికి చెందిన పగడాల వెంకటరమణ, మల్లెలహరినాథలు కలిసి మరికొంత మందితో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తుండగా 25-01-2018వ తేదీ అప్పటి రొంపిచెర్ల ఎస్ఐ నాగార్జునరెడ్డికి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నదని వచ్చినసమాచారం మేరకు ఎస్ఐ సిబ్బంది దండపాణితోపు వద్ద వాహన తనిఖీలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఎర్రచందనం దుంగలను వేసుకొనివస్తున్న కారును పోలీసులు ఆపగా పోలీసులను చూసిన ముద్దాయిలు కారు ఆపి పారిపోవడానికి ప్రయత్నించగా ఎస్ఐ, సిబ్బంది నిందితులలో ఇద్దరినీ పట్టుకోగా మిగతా ముగ్గురు నిందితులు పారిపోయారు. దొరికిన ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 161 కిలోల బరువు గల 6 ఎర్రచందనం దుంగలను, అక్రమ రవాణాకు ఉపయో గించిన ఒక కారును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలిం చారు. విచారణ పూర్తి కావడంతో 1-12-2025వ తేదీ తిరుపతి స్పెషల్ ఆర్ఎస్ఎస్ కోర్ట్ జడ్జ్ ఏ.నరసింహమూర్తి తీర్పు వెలువ రించారు. ఈ తీర్పు ప్రకారం, నిందితులు పగడాల వెంకటరమణ, మల్లెల హరినాథలకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కో ముద్దాయికి రూ.3లక్షల చొప్పున మొత్తం రూ.6లక్షల జరిమానా విధించారు. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడుటకు కృషి చేసిన అప్పటి రొంపిచెర్ల ఎస్ఐ నాగార్జున రెడ్డి, బి.ప్రసాద్, స్పెషల్ పి.పి.అమరనారాయణ, కోర్టుకు సాక్షాలను సకాలంలోహాజరు పరచిన రొంపిచెర్ల పోలీస్‌స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్, కోర్ట్‌మానిటరింగ్ సెల్‌ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కోర్ట్‌మానిటరింగ్ సెల్ సిబ్బందిని చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

# ఖేల్ ఇండియాలో ఆరూరు విద్యార్థులకు పథకాల పంట

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** ఖేల్ ఇండియాలో భాగంగా పెంకాక్ సిల్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరు షాధీమంజిల్లో నిర్వహించిన టోర్నమెంట్లో చిట్టమూరు మండలం ఆరూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు గోల్డ్,సిల్వర్ పథకాలను సాధించారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలు నుంచి 350 మంది ప్రభుత్వ, పవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు ఉన్నత పాఠశాల నుండి జూనియర్ బాలికల 40 వైటేజ్ కేటగిరిలో 10వ తరగతి విద్యార్థిని యం నాగేశ్వరి గోల్డ్ మెడల్, యం.చరిత సిల్వర్ మెడల్ సాధించారు. జూనియర్ బాలికల విభాగంలో 55 వైటేజ్లో 10వ తరగతి విద్యార్థి ఏ లాస్య సిల్వర్ మెడల్,రేగు విభాగంలో 9వతరగతి విద్యార్థి యామిని, 10వతరగతి విద్యార్థినులు కె.ప్రవల్లిక, శశిలు గోల్డ్‌మెడల్ సాధిం చినట్లు ఓప్రకటనలో తెలిపారు. విద్యా రులు గోల్డ్, సిల్వర్ పథకాలు సాధించ డంపై పీఈటి అనురాధను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



# శ్రీరంగం శ్రీరంగనాథస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీరంగంలోని శ్రీ రంగనాథస్వామి వారికి సోమవారం టిటిడి చైర్మన్ బీఆర్.నాయుడు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న టిటిడి చైర్మన్ కు శ్రీరంగం ఆలయ జాయింట్ కమిషనర్ పి.శివరామన్, ప్రధానార్చకులు సుందరభట్టర్ సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. చైర్మన్ పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లి స్వామివారికి సమర్పించారు. దర్శనానంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసా దాలను చైర్మన్‌కు అందజేశారు. కైశిక ఏకాదశిని పురస్కరించుకుని 2006వ సంవత్సరం నుంచి శ్రీరంగం ఆలయానికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పిస్తోంది. ప్రాచీన శ్రీవైష్ణవాలయాలతో ఆధ్యాత్మిక సంబంధాలను కొనసాగించేందుకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు నరేష్ కుమార్, పలువురు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.






జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# తిరుపతి ఐఐటీ కాలేజ్ 8 వ ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ కాన్ఫరెన్స్ - 2025 లో పాల్గొన్న మంత్రి నారాయణ

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి (ఏర్పేడు) ఐఐటీ కాలేజ్ లో




సోమవారం ఇండియన్ లీన్ కన్స్ట్రక్షన్ వారు నిర్వహించిన 8 వ సదస్సు - 2025 లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న మంత్రికి ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్. సత్యనారాయణ, లీన్ కన్స్ట్రక్షన్ సభ్యులు, ప్రొఫెసర్లు ఘనస్వాగతం పలికారు. ఐఐటీ లోని టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ ను మంత్రి నారాయణ పరిశీలించగా, అయా విభాగాధిపతులు టెక్నాలజీ వినియోగంపై మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ లీన్ కన్స్ట్రక్షన్ వారు నిర్వహించిన సదస్సులో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. నిర్మాణ రంగంలో వృధా, సమయాన్ని తగ్గించటంతో పాటు మనీ సేవింగ్ అంశాలపై లీన్ కన్స్ట్రక్షన్ బాగా పని చేస్తోందని తెలిపారు. లీన్ కన్స్ట్రక్షన్ పని విధానంతో నిర్మాణరంగ ప్రాజెక్టులు సకాలంలో, మంచి నాణ్యతతో పూర్తవుతాయని తెలిపారు. మునిసిపల్ పట్టణ అభివృద్ధిలో ఈ పని విధానం చాలా సందర్భోచితంగా ఉపకరిస్తుందని తెలిపారు. మున్సిపాల్టీల్లో జరుగుతున్న పనులకు లీన్ కన్స్ట్రక్షన్ సేవలను వినియోగించుకుంటామని తెలిపారు. ఐ.ఎల్.సి.ఈ. ప్రయత్నాలను అభినందిస్తున్నానని అన్నారు. మున్సిపాలిటీల్లో మొదటగా ఒక చోట ఫైలెట్ ప్రాజెక్ట్ చేపడతామని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే సెమినార్ కు హాజరైన అందరూ పలు అంశాలపై చర్చించి ఉపయోగకరమైన ఫలితాలను సాధిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తాం

**- చంద్రగిరిలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమం విజయవంతం**

**-పార్టీ పరిశీలకులు, మాజీ ఎంపీ డా. జై కుమార్**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీని గ్రామీణ ప్రాంతం నుంచి బొలోపేతం చేయడం జరుగుతుందని 2029 ఎన్నికల్లో బలమైన పార్టీగా రాష్ట్రంలో అధికారులకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఏఐసిసి కార్యదర్శి, మాజీ ఎంపీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిశిలకులు డాక్టర్ జై కుమార్ తెలిపారు. సోమవారం చంద్రగిరిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంస్థాగత నిర్మాణ కార్యక్రమం చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఐరాల లోకేష్ రెడ్డి అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తున్నామని తెలిపారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీని బలమైన పార్టీలో తయారు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంస్థగత ఎన్నికలను సమతవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. అందరికీ



ఆమోద కరమైన వ్యక్తిని డిసిసి అధ్యక్షులుగా నియమించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లోకేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మండల స్థాయి మరియు గ్రామస్థాయిలో బలోపేతం చేస్తూ రాబోవు రోజుల్లో చంద్రగిరి నియోజకవర్గాన్ని జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమ్ముతిమ్మపల్లిలో ఉచిత వైద్యశిబిరం

**గుడిపాల, మేజర్ న్యూస్:** మండలంలోని కమ్ముతిమ్మపల్లి గ్రామం స్థానిక గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని డాక్టర్ రష్మిత ప్రత్యేక పర్యవేక్షణలో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని చేపట్టినట్లు వైద్యాధికారులు తెలిపారు. శిబిరంలో సాధారణ వ్యాధుల పరీక్షలు, రక్తపోటు, షుగర్, హిమోగ్లోబిన్, కంటి పరీక్షలు వంటి వివిధ వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రష్మిత మాట్లాడుతూ "గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చికిత్సకు దూరంగా ఉండకుండా ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం. ప్రతి ఇంటికీ ఆరోగ్యం చేరేలా మరిన్ని శిబిరాలు నిర్వహిస్తామన్నారు. గ్రామస్థులు ఈ శిబిరాన్ని ప్రశంసిస్తూ, వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# పేదల ఆత్మగౌరవం, ఆర్థిక భద్రత చంద్రబాబుతోనే సాధ్యం: తేదేపా



**చిట్టమూరు మేజర్ న్యూస్:** పేదల ఆత్మగౌరవం, సాధికారత, ఆర్థిక భద్రతే లక్ష్యంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయకత్వంలో పంపిణీ చేస్తోందని తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, పిట్టివానిపల్లి గ్రామ అధ్యక్షులు పిట్టి రవికుమార్లు పేర్కొన్నారు.స్థానిక శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆదేశాలతో సోమవారం చిట్టమూరులో ఎంపీడీవో ఉమామహేశ్వరరావుతో కలిసి కిషోర్ నాయుడు,పిట్టివానిపల్లిలో స్థానిక సచివాలయ పోలీస్ అధికారిని పుచ్చులపల్లి కోటమ్మతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పేదల సేవలో భాగస్వామవడం సంతృప్తిగా ఉందన్న వారు కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం,అభివృద్ధి సాధ్యమన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి,స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





# ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

**- కమ్మ తిమ్మాపల్లి జెడ్పీ హైస్కూల్‌లో ఏయిడ్స్ అవగాహన**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంఓని కమ్మ తిమ్మాపల్లి ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఏయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏయిడ్స్ వ్యాధి వ్యాప్తి మార్గాలు, జాగ్రత్తలు, నివారణ పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ రష్మిత మాట్లాడుతూ "ఏయిడ్స్‌పై అవగాహన పెరగడం చాలా అవసరం. తప్పు అభిప్రాయాలు, అపోహల వల్లే ఎక్కువ సమస్యలు ఎదురవుతున్నాయి. చిన్న వయస్సులోనే ఈ విషయంపై స్పష్టమైన సమాచారం ఉంటే భవిష్యత్తులో సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుంది" అని తెలిపారు. విద్యార్థులను ప్రశ్నోత్తరాల్లో పాల్గొనేటట్లు చేసి, ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ మార్గాలు, తప్పుడు పద్ధతులు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో లభించే ఉచిత వైద్య సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుఫాన్ హెచ్చరికలతో

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీవో

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రత్వంగా ఉండాలని ఎంపీడీవో చంద్రమౌళి తుఫాన్ నేపథ్యంలో కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు గిరిజన కాలనీ వర్షాల కారణంగా అన్ని చెరువులు కుంటలు వాగులు మరియు వంకలు కావున ప్రజలు మండలంలోని అన్ని పంచాయతీలకు వెళ్లి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు రాత్రి నుండి ఒకటవ తేదీ జిల్లాలో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు. భారీ వర్షాలు కురిసేటప్పుడు విద్యుత్తు తీగల దగ్గర కరెంటు మోటార్ల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలని అత్యవసరమైతేనే ప్రజలు ఇంటి నుండి బయటికి రావాలని నదులు వంకలు పరివాహ ప్రాంతాలు అన్ని లోతట్టు ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అనంతరం బీసీ కాలనీ వద్ద వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. వీరి వెంట ఇంచార్జ్ ఎంపీడీవో మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి సెల్వి, పి ఆర్ ఏ ఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన యునైటెడ్ క్రిస్మస్ ప్రారంభ వేడుకలు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం శ్రీకాకుళం పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియం నందు బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో యునైటెడ్ క్రిస్మస్ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బిషప్ గంజి ఎజ్రా అధ్యక్షత వహించగా రెవరెండ్ అనిల్ పాల్ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ విచ్చేసి క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. ప్రవీణ్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ దేవుని పిలుపు అందుకునే వారిగా,నిరీక్షించే వారిగా, దానిని నిర్వర్తించే వారిగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిషప్ జాన్‌పాల్, బిషప్ అబ్రహం,బిషప్ వీ జాషువా, వి.సుబ్బారావు, వి.ఆనందరావు, ఎస్.ఆనందరావు, రాజ్ కుమార్ జ్యోతి ఫ్రెడ్రిక్, అమెరికా వరల్డ్‌బ్యాంక్ నుండి జాస్మిన్ మీసారపు, డోనాల్డ్, లాజరస్ గొల్లపల్లి పాల్గొన్నారు.



## అవ్వ తాతలు వికలాంగులు వృద్ధులకు చంద్రబాబు ప్రభుత్వం ఆర్థిక భరోసా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాను సారం సోమవారం డిసెంబర్ 1 సోమవారం శ్రీకాళహస్తి మండలం ఈంద్రపల్లి, బ్రాహ్మణపల్లి హరిజనవాడ, పాపన్నపల్లి, ఎల్లంపల్లి ఎస్టి కాలనీ, కొత్తపల్లి, చింతల గ్రామాలలో సచివాలయం సిబ్బందితో కలిసి పెన్షన్ పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగినేని చెంచయ్య నాయుడు, శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్షంతల కృష్ణ యాదవ్ , క్లస్టర్ ఇంచార్జ్ రేవిళ్ల రమేష్, యూనిట్ ఇంచార్జ్ పుల్లూరి కృష్ణారెడ్డి మండల ఉపాధ్యక్షులు వేముల కృష్ణమనాయుడు, ఈంద్రపల్లి బూత్ ఇంచార్జ్ మనోహర్, ఎల్లంపల్లి బోధించార్జ్ వెంకటరత్నం, బ్రాహ్మణపల్లి బూత్ ఇంచార్జ్ వేముల రమేష్,పార్టీ నాయకులు చంద్ర, శేఖర్, వెంకట మునిరామచంద్ర యాదవ్ సుబ్రహ్మణ్యం,సురేష్,రత్నయ్య, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## జాతీయస్థాయి రిథమిక జిమ్నాస్టిక్ పోటీలకు గంటావారిపల్లి విద్యార్థి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి రిథమిక జిమ్నాస్టిక్ పోటీలకు మండలంలోని గంటావారిపల్లి గ్రామానికి చెందిన ఎస్.ధరణి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో నవంబర్ 28 నుండి నవంబర్ 31 వరకు కాకినాడలో జరిగిన 69వ ఎస్‌జిఎఫ్ అండర్ 19 జిమ్నాస్టిక్ పోటీల్లో పాల్గొని ఛాంపియన్షిప్ సాధించింది. 2025 రిథమిక జిమ్నాస్టిక్ విభాగంలో ఒక బంగారు పతకం, రెండు వెండి పథకాలు, ఒక కాంస్య పథకం సాధించింది. దీంతో జాతీయ స్థాయిలో జరిగే జిమ్నాస్టిక్ పోటీలకు ధరణి ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ధరణి చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజక వర్గంలోని వెదురుకుప్పం మండలం, గంటావారిపల్లి గ్రామ నివాసి ఎస్.గీత, హరిబాబుల కుమార్తె ధరణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల గంటావారిపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, ఐటి వింగ్ బండి విష్ణువర్ధన రెడ్డి, గంటావారిపల్లి గ్రామస్తులు హర్షాన్ని వ్యక్తం చేశారు.



## దిట్వా తుఫాన్‌తో పేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారడంతో తిరుపతి జిల్లా ముఖ్యంగా సూళ్లూరుపేట పట్టణ, పరిసర ప్రాంతాలలో అధికంగా వర్షాలు, గాలులు వీచే ప్రమాదం ఉందని ఈ ప్రభావం మరో రెండు రోజులుపాటు ఉంటుందని దీంతో సూళ్లూరుపేట, తడ, మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . ఏదైన అత్యవసర పరిస్థితిలలో తప్పా బయటకు పోకుండ ఉండాలిని అదే విధంగా ప్రయాణాలను కూడ వాయిదా వేసుకోవాలని సూళ్లూరుపేట ఏయమ్‌సి. ఛైర్మన్ ఆకు తోట రమేష్,కోరారు. ఉరయం నుంచి ఎడ తెరవు లేకుండ వర్షంతో వాగులు, కాలవలు, చెరువులు, నిండు కుండలా ఉన్నాయని దీంతో మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.



## భారతి బస్సు డ్రైవర్ మృతి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** చెన్నై నుంచి నెల్లూరు వెలుతున్న భారతీ ప్రవేట్ బస్సు డ్రైవర్ శ్రావణ్ 45 సం సోమవారం ఉదయం సూళ్లూరుపేట బస్టాండ్ కి చేరుకున్న కొంత సేపటికి అకస్మాతుగా స్టీరింగ్‌పై వాలిపోయాడు. వెంటనే కండక్టర్, ప్రయాణికులు గుర్తించి సమీప ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు చూసి అతను ఆసుపత్రికి రాక ముందే మృతి చెందినట్లు దృవీకరించారు. మృతి చెందిన డ్రైవర్ శ్రావణ్ మృతికి సంబంధించిన పూర్తి. కారణాలు తెలియాల్సి ఉంది.



# అవ్వ తాతలకు భరోసా చంద్రబాబు ఎన్డీఏ ప్రభుత్వం

### తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనలు మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు సోమవారం ఉదయం 6:30 గంటలు నుండి శ్రీకాళహస్తి పట్టణం 19వ వార్డు నందు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇవ్వడం జరిగింది. పట్టణ అధ్యక్షులు జి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా నెల మొదటి తారీకునే పింఛన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. పింఛను ఇస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వమని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చెప్పిన హామీలు అమలు పరచటంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆడవారికి సముచిత స్థానం కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని సంవత్సరమునకు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని ఆడవారికి ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నారో వారి అందరికీ తల్లికి వందనం ఇస్తున్నారన్నారు.



రైతన్నలకు సంవత్సరానికి రూ. 20వేలు చొప్పున ఇస్తున్నారని, డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చారని అనేక పరిశ్రమలు తీసుకొచ్చినిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించారని, పోలవరం అమరావతి రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందుతున్నా యని విశాఖకు రైల్వే జోన్ తెచ్చారని, విశాఖ ఉక్కును ప్రైవేటీకరించకుండా ఆపారని, ఎన్నో సెంట్రల్ విశ్వవిద్యాలయాలు ఆంధ్ర రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో గుంతలు పడిన రోడ్డును బాగు చేశారని ఎన్నో సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్నాయని వీటిని అన్నింటినీ ప్రజలు గమనించి తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ బరోసా పింఛన్లతో పేదలకు చేయూత ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి

**బిఎన్.కండ్రిగ, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా ఫించన్‌లు పంపిణీ చేయడం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలకు కూటమి ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. సోమవారం డిసెంబర్ ఒకటవ తేదీని పురస్కరించుకొని నారాయణ వనం మండలం బ్రాహ్మణతాంగల్ ఒడ్డి ఇండ్లులో ఎమ్మెల్యే ఎన్టీఆర్ బరోసా ఫించన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా ఎవరైనా అర్హులుగా ఉండి ఫించన్ రాకపోతే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మికతతోనే సమాజంలో మార్పు : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మికతతోనే సమాజంలో మార్పుసాధ్యమని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, చిత్తూరు వారి ఆధ్వర్యంలో కట్టమంచిలోని విశ్వశాంతి భవన్‌లో సోమవారం ప్రారంభమైన భగవద్గీత ప్రవచన కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మనసును పరిశుభ్రంగా ఉంచుకొ. ప్రశాంతమైన జీవనం సాగించడమే నిజమైన జీవన విధానమన్నారు. భగవద్గీత అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రవచనకర్త రాజయోగి రాంప్రసాద్ ప్రవచనాలను విన్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## నాయుడుపేట ఎడతెరపిలేని వర్షం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో రెండు రోజులు నుంచి నాయుడుపేట పట్టణంతో పాటు మండల పరిధిలో ఎడతెరపిలేని వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. ప్రజలు ఇండ్లకే పరిమితమైయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ దురుగాలులతో మోస్తారు వర్షం కుర వడంతో జాగ్రత్తలు తీసుకోవాలని అధి కారులు తెలియజేస్తున్నారు. దిత్వా తుఫాన్ ప్రభా వంతో రెండు రోజులు నుంచి నాయుడుపేట పట్టణంతో పాటు మండల పరిధిలో ఎడతెరపిలేని వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. ప్రజలు ఇండ్లకే పరిమితమైయ్యారు. దీంతో బజారు వీధిలోని నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ దురుగాలులతో మోస్తారు వర్షం కురవడంతో జాగ్రత్తలు తీసుకోవాలని అధి కారులు తెలియజేస్తున్నారు. తుపాను తీవ్రత తగ్గుముఖం పట్టే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. –రైతుల్లో హర్షాతిరేకాలు ఈ వర్షాలకు మండల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వరి, మిరప, టమాట, మినుము, పెసరతోపాటు ఉద్యానవన పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేస్తోందని రైతులు అభిప్రాయపడుతున్నారు.



## పూరి గుడిసెకు నిప్పు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని డీకే మర్రిపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు పూరి గుడిసెకు నిప్పు పెట్టిన సంఘటన మండలంలో జరిగింది. బాధితురాలు కథనం మేరకు ఎస్ఆర్ పురం మండలంలోని డీకే మర్రిపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీ లో నివాసముంటున్న శోభ పూరి గుడిసెకు గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి నిప్పు పెట్టారు ఇంట్లో ఎవరో లేకపోవడంతో పెను ప్రమాదము తప్పింది అయినా పూరి గుడిసెలో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు, ఇంటి పట్టా ఉన్న ముప్పై వేలు రూపాయలు డబ్బు దగ్ధమైందని తెలిపారు. పూరిగుడిసెకు నిప్పు పెట్టిన వారి పై చర్యలు తీసుకోవాలని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరి మహిళ శోభాను ప్రభుత్వ తరఫున ఆర్థిక సహాయం చేయాలని, స్థానికులు కోరుతున్నారు.



# కూటమి పాలనలోనే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు

## - జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలన లోనే లబ్ధిదారులకు సకాలంలో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. సోమవారం నగరం లోని స్థానిక టిడిపి జిల్లా టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కోదండ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 17 నెలల్లో 50,763 కోట్ల రూపాయలను ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పంపిణీ చేసిందని ఈ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. పారదర్శక పరిపాలనలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే వృద్ధులకు నెలకు 4,000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 48 వేల రూపాయలు, వితంతువులకు నెలకు 4,000 వేల రూపాయలు చొప్పున సంవత్సరానికి 48 వేల రూపాయలు, దివ్యాంగులకు నెలకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి 72 వేల రూపాయలు, డయాలసిస్ పేషెంట్లకు నెలకు పదివేల రూపాయలు చొప్పున ఒక లక్ష ఇరవై వేల రూపాయలు, దీర్ఘకాలికంగా మంచానికి పరిమితమైన వారికి నెలకు15 వేల రూపాయల చొప్పున సంవత్సరానికి 1,80,000 రూపాయలు లెక్కన ప్రతి నెల క్రమం తప్పకుండా ఒకటో తారీఖున ప్రభుత్వ అధికారులు పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి గౌరవంగా ప్రత్యక్ష నగదు అందిస్తున్న ఘన చరిత్ర కూటమి తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతిక పరిపాలనకు నిదర్శనం లబ్ధిదారుల కుటుంబాల్లో నెలవారి ఖర్చుల లో కొంత ఆర్థిక భరోసా కల్పించడంతో కుటుంబంలో ఆనందం వెల్లి విరుస్తోంది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ నెల ఒకటో తారీఖున సోమవారం ఉదయం 10:30 గంటలకే 82 శాతం పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది చిత్తూరు జిల్లాలో 2,67,282 మంది ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ప్రతి నెల భర్త మరణించిన మరుసటి నెలకే భార్యకు వితంతు పెన్షన్లు మంజూరు చేస్తూ జన రంజక పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పూతలపట్టు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ధరణి ప్రకాష్ పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జ్ మంత్రితో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతికి విచ్చేసిన ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విచ్చేశారు. మంత్రి తో కలిసి పలు కార్యక్రమాలలో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాకపోకలను నిషేదించిన తహసీల్దార్



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని కప్పగుం ట కండ్రిగ స్వర్ణముఖి మామిడి కాలువ వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వర్షాల కారణంగా అప్రమత్తమైన తాసిల్దార్ సి.హెచ్ హరికృష్ణ మామిడి కాలువ లో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలను తాసిల్దార్ సి హెచ్ హరి కృష్ణ నిషేధించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం నాడు మామిడి కాలువ వద్ద ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణం నష్టం గానీ, పశు నష్టం జరగలేదని తెలిపారు.నది ఉధృతంగా ప్రవహిస్తున్నలతో ప్రస్తుతానికి రాకపోకలకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలియచేసారు.అయన వెంట వీఆర్వో మోబీనా, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ మనోజ్ ఉన్నారు.



## ప్రతినెల అవ్వ తాతలకు ఆర్థిక భరోసా

### - శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ఉరందూరు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. తుఫాను వంటి పరిస్థితులు ఉన్నా, సకాలంలో పింఛన్లు అందించడం సీఎం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ముఖ్యంగా డయాలసిస్ పింఛన్‌ను 5 వేలు నుంచి 10,000 కు పెంచి మాట నిలబెట్టుకున్నాము అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉంటాము అని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్.సి.సె.ల్ ఉపాధ్యక్షులు యాగాని బెన్నీ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** బంగాళఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ పట్ల మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా ఎస్.సి.సె.ల్ ఉపాధ్యక్షులు యాగాని బెన్నీ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ఏడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి ఇబ్బందులు గురి కావద్దని తెలిపారు.ముఖ్యంగా మండలంలోని రైతులు పొలాల దగ్గరకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ప్రజలు తడిచిన విద్యుత్ స్తంభాలను తాకరాధన్నారు.ప్రజలు అత్యవసర పనులకు మాత్రమే తప్ప బయట రావాలని మిగతా సమయంలో వారి నివాసం వద్ద క్షేమంగా ఉండాలన్నారు.అదేవిదంగా విద్యార్థులను ఇంట్లో నుండి చెరువుల వద్దకు,బావుల దగ్గరికి,నీటి కుంటల దగ్గరకు వెళ్లకుండా తల్లి తండ్రులు జాగ్రత్త వహించాలన్నారు.మండలంలోని ప్రజలు దిత్వా తుఫాన్ పట్ల ఏమైన విపత్కర సమస్యలు ఎదుర్కొంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు.

## జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ ఫస్ట్



**కుప్పం, మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో జిల్లాలోని కుప్ప మున్సిపాలిటీ మొదటి ప్లేస్ లో నిలిచింది. సోమవారం ఒకటవ తేదీ కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 5357 మంది లబ్ధిదారులు ఉండగా మొదటి రోజు 5099 మందికి పంపిణీ చేసి జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచినట్లు కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. మిగిలిన 258 పెన్షన్లు కూడా మంగళవారం పంపిణీ చేస్తామన్నారు. లబ్ధిదారులు ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో 258 ఫంక్షలను పంపిణీ చేయలేకపోయామని చెప్పారు. పెన్షన్ల పంపిణీలో మొదటి స్థానంలో నిలిచినందుకు కలెక్టర్ సమిత్ కుమార్ ప్రత్యేక ప్రశంసలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు. పెన్షన్ల పంపిణీలో మొదటి స్థానంలో నిలిచినందుకు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా నాగూర్ మీరా స్వామి గంధోత్సవం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో వెలసిన నాగూర్ మీరా స్వామి గంధోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ గంధోత్సాన్ని రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ తులసి కుటుంబ సభ్యులు వారి ఇంటి వద్ద నుంచి మేళ తాళాలు పకీర్ల విన్యాసాలతో నిర్వ హించి అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జోరు వానలోనూ పింఛన్ పంపిణీ



**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** దిత్వా తుఫాన్ ను సైతం లెక్కచేయకుండ జోరు వానలో కూడ మండలంలోని అన్నీ పంచాయతీలలో పింఛన్ ను లబ్ధిదారులకు పింఛన్ ను పంపిణి చేశారు.ఇందులో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా. నెలవల విజయ్ శ్రీ,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాలు మేరకు మండలంలోని కొత్తూరు గ్రామం నందు మండల అధ్యక్షులు సంచి క్రిష్ణయ్య,రావులపాడు గ్రామం నందు చిల్లకూరు వ్యవసాయ ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు,తల్వాయిపాడు గ్రామం నందు నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి,మోదుగులపాలెం గ్రామం నందు స్థానిక టీడీపీ నాయకులు ఇరుగు వెంకట సుబ్బయ్య లబ్ధిదారులకు పింఛన్ ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 4 వెల రూపాయల పింఛన్ ను అందిస్తుందన్నారు.పింఛన్ పంపిణి విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి సీయం చంద్రబాబు ఉదారంగ వ్యవహరిస్తున్నారని చెప్పారు.

## నాయుడుపేట మండలం చలివేంద్రం వద్ద బోల్తా కొట్టిన ధాన్యం లారీ

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట మండలం చలివేంద్రం వద్ద ధాన్యంతో వెళు_న్న లారీ బోల్తా కొట్టిన సంఘటన చోటుచేసు కుంది. కడప జిల్లా బద్వేల్ నుంచి చెన్నైకి వెళ్తుండగా మార్గమధ్యలో నాయుడుపేట వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తుఫాన్ ప్రభావంతో.. కురుస్తున్న వర్షాలతో భూమి బాగా బురద మయంగా మారడంతో ఎదురుగా వస్తున్న లారీని తప్పించ_బోయి రోడ్డు పక్కకు లారీని దించడంతో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.



# కార్తీక వనభోజ కార్యక్రమంలో శాసనసభ్యులు గురజాల జగన్మోహన్

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** చరిత్రలో హిందూ సంప్రదాయాలు మహోన్నతమైనదని అంతటి మహోన్నత సంప్రదాయాలు కలిగిన హిందూ నగరి కథలో పండుగలు ఒకటి అని దానిని ఆచరించి హిందువులు వివిధ రకాల పండుగలు చేసుకోవడం ఆనవాయితీ అని నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పదవ డివిజన్ వెలసిన శ్రీ వెంకటేశ్వర కృష్ణాంజనేయ దేవాలయం కమిటీ సభ్యులు శేషాద్రి నాయుడు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస ప్రత్యేక పూజలు, కార్తీక వనభోజన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి స్వామి వారి దర్శన ఏర్పాట్లను గావించి తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే ఆలయ మూల విరాట్ శ్రీ వెంకటేశ్వర కృష్ణాంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులు స్వామి వారి శేషాలు అందించారు. అనంతరం శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజనంలో భక్తులకు తన చేతుల మీదుగా అన్న దాన తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే భక్తులతో



పాటు ఆయన కూడా తీర్థ అన్నదాన ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహక సభ్యులు శేషాద్రి నాయుడుతో కలిసి శాసనసభ్యులు మాట్లాడుతూ ఇందు పండుగలు హిందూ సంప్రదాయాలకు ప్రతి కలని వాటిని హిందువులు భక్తిశ్రద్ధలతో వివిధ పండుగలను చేసుకోవడం హిందూ సమాజంలో సంప్రదాయగి మారిందని అందులో భాగంగా శ్రీ వెంకటేశ్వర కృష్ణ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీక మాస సందర్భంగా ప్రత్యేక పూజలు కార్తీక వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ మహోత్సవ పూజలలో తాను పాల్గొనడం దైవ కృప అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు శేషాద్రి నాయుడు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర కృష్ణ ఆంజనేయ ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో ఒక సోమవారం స్వామివారికి కార్తిక మాస పూజలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో చిత్తూరు సాధన సభ్యుల గురజాల జగన్మోహన్ తోపాటు చూడ చైర్పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద తదితరులు పాల్గొనడం వారి చేతుల మీదుగా అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, నగర మేయర్ అముద, చూడ చైర్పర్సన్ కటారి హేమలత, తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, వ్యక్తిగత కార్యదర్శి కుమార్ స్వామి, ఆర్ఎస్ నాయుడు,మాజీ కార్పొరేటర్ ప్రమీల ఆనంద్ , కమల ప్రసాద్,నాయకులు ఉదయ్ కుమార్, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## మన్నే ముత్తెరి ప్రజలకు నీటి కష్టాలు..

### పట్టించుకోని అధికారులు

**సూళ్లూరుపేట రూరల్,మేజర్, న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నేముత్తెరి పంచాయితీ ప్రజలకు నీటి కష్టాలు పడుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తుల ఆరోపణలు చేస్తున్నారు. గత నెలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కరెంట్ పాత పోల్స్ తొలగించి వాటి స్థానం లో కొత్త పోల్స్ వేయడం జరిగింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆ గ్రామంలో ఉన్న మంచి నీటి పైపుల పైనే వేయడం తో అవి పగిలి పోయినాయి. ఈ విషయం పై గ్రామస్తులు పలు మార్లు పంచాయితీ పార్యదర్శికి తెలియపరిచిన ప్పటికి ఆ కార్యదర్శి పట్టించు కోలేదని గ్రామస్తులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ గ్రామస్తులకు ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటిని కొను గోలి చేసి వాడు కొం టున్నారు. అసలే తుఫాన్ ఇంటి నుంచి భయటకు వచ్చే పరిస్థితి లేక పోయినప్పటికి నీటి ట్యాంకర్ల కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఇక నైనా అధికారులు చొరవ తీసుకుని నీటి సమస్య లేకుండ చూడాలని కోరుతున్నారు.

# ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** ప్రపంచం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తీర్థం, బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములు, పాఠశాలల యందు డాక్టర్ శాలిని,అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరి గింది. ఎయిడ్స్‌కు మందు లేదని నివారణ ఒకటే మార్గము అని వివరించారు.ఎయిడ్స్ తో జీవిస్తున్న వారిపట్ల వివక్షత చూపకుండా సేవలు అందించాలని, ఎ ఆర్ టి మందులు వాడుతున్నవారిని ప్రోత్స హించి వారికి మనోధైర్యం కల్గించాలని ,వారికుటుంభ సభ్యులకు అండగా ఉండాలని వివరించారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కాంతమ్మ మాట్లాడుతూ




రక్తదానంచెయ్యండి ప్రాణదాతలు కండి, ఎయిడ్స్ వ్యాధిని దూరంపెడదాం, వ్యాధిగ్రస్తులని మాత్రమేకాదు. రక్షణ లేని శృంగారం, ఒంటికి ఇంటికి చేటు అని చెప్పడం జరిగింది.ఆస్తమా,మధుమేహం మాదిరి గానే ఎయిడ్స్ కూడా దీర్ఘకాలిక వ్యాధి గా పరిగణిస్తున్నారని అందరూ ఆరోగ్యంగా ఉండాలనేదే మన ప్రభుత్వఉద్దేశ్యమని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో నర్స్ లు శమంతక, తిరుమలమ్మ, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ హరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి పతి, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** సోమవారం నాడు మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మండల టిడిపి అధ్యక్షులు తాళ్లూరి శివ తో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పెన్షన్ దారులు ఎక్కడ ఇబ్బంది పడకుండా ఒకటవ తారీకే సామాజిక పెన్షన్లు డబ్బులు అందిస్తున్న ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేనిని ఆయన అన్నారు అదేవిధంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి దేనిని ఆయన అన్నారు తరువాత ప్రజా వేదికలో ప్రజలు వచ్చిన అర్జీలను ఆయన స్వీకరించారు అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు తర్వాత సిమెంట్ రోడ్లను డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరుల్ నాదన్ టిడిపి నాయకులు బాలాజీ నాయుడు శేఖర్ రాజు నవీన్ చౌదరి నీరజక్షన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతి వైపు రైతులు మొగ్గు చూపాలి

## వేరుశనగ విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే ఆదిమూలం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** వ్యవసాయంలో ఆధునిక పద్ధతి వైపు రైతులు మొగ్గు చూపాల్సి ఉందని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.




సోమవారం మండల పరిధిలోని మదనంబేడు రైతు సేవా కేంద్రంలో మండల రైతు ఉత్పత్తిదారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ నేటి పరిస్థితులు అనుగుణంగా వస్తున్న సాంకేతికతను వ్యవసాయంలో అనుసంధానం చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రైతు ఉత్పత్తిదారుల సమైక్య బాధ్యత తీసుకోవాలన్నారు.కేవలం వేరుశనగ విత్తనాలు పంపిణీ చేస్తే సరిపోదని,విత్తడం మొదలు పంట చేతికొచ్చే వరకు తగిన సలహాలు సూచనలను ఇవ్వాల్సి ఉందన్నారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ఉద్దేశంతోనే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి ఏడాదికి 20 వేల రూపాయలను పంట పెట్టుబడి గాను అందిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు శ్రీకాళహస్తి రైతు ఉత్పత్తిదారుల అసోసియేషన్ చైర్మన్ రెడ్డివారి భక్తిరెడ్డి, స్థానిక రైతు ఉత్పత్తిదారుల కోఆర్డినేటర్ జగదీష్ కుమార్, ఎన్ఎఫ్ఎఫ్ కోఆర్డినేటర్ మరియమార్గరెట్, వ్యవసాయ శాఖ ఏవో మురళి,ఎంఈఓ రవి,శ్రీకాళహస్తి రైతు ఉత్పత్తిదారుల సమైక్య కోఆర్డినేటర్ జగదీష్,అంబేద్కర్ సేవా సంఘం అధ్యక్షులు రమణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో ఇంటింటా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పి.ఎస్. మునిరత్నం, పీకేఎం అర్బన్



డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పర్యవేక్షణలో కుప్పం నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 1వ తేదీ సోమవారం కుప్పం పట్టణం 11వ క్లస్టర్ పరిధిలోని డీకే పల్లి ప్రాంతంలో ఎమ్మెల్సీ స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ టిడిపి అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, బెస్త కుల కార్పొరేషన్ డైరెక్టర్ తీరుమగల్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ అధ్యక్షులు సత్యేంద్ర శేఖర్, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నబి, యూనిట్ ఇంచార్జ్‌లు డీకే పల్లి మనీ, సుభాన్ బాబు, కౌన్సిలర్ వేలు, స్థానిక పార్టీ అధ్యక్షులు సాయి, ఇర్ఫాన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, అవసరమైన లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా వారి ఇళ్ల దగ్గరకే సాయం అందించడం హర్షణీయమని స్థానికులు తెలిపారు.



# దిత్వా తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– తాహసిల్దార్ భారతి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తుఫాన్ ప్రభావం పుధిచ్చేరి దాటి ఉత్తర తమిళనాడు మీదుగా తిరుపతి, చిత్తూరు మీద ఎక్కువ ప్రభావం ఉన్నందున గ్రామాల నుంచి పట్టణాలకి వచ్చిన ప్రజలు తొందరగా మీ గ్రామాలకు చేరుకోవాలని తొట్టంబేడు తాహసిల్దార్ భారతి తెలిపారు. వాగులు వంకలు పొంగి పొర్లే ప్రమాదం ఉంది. ప్రధానంగా శ్రీకాళహస్తి – నుంచి పిచ్చాటూరు వెళ్లే మార్గంలో బైరజుల కండ్రిగ వద్ద వాగు పొంగే ప్రమాదం ఉంది. శ్రీకాళహస్తి –కాలంగి ప్రధాన రోడ్డు మార్గంలో చిట్టత్తూరు కాజువే, కారాకొల్లు వద్ద ఉన్న కాజ్వేలు దాటేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా వెళ్లాలని రాత్రిలో ప్రయాణం చేయకుండా తొందరగా కాజ్వేల్ వద్ద ఉన్న గ్రామాలు ప్రజలు వారు గ్రామానికి చేరుకోవాలన్నారు . దీనికి తోడు ఈదురు గాలులు కూడా ఎక్కువగా వీచుతాయని మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు వ్యవసాయ పొలాల్లో కి వెళ్లకూడదు చెట్ల క్రింద తలదాచుకోవద్దని తొట్టంబేడు మండలంలో ఓ రైతు గతవారం రోజుల క్రితం పిడుగుపాటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతను పొలాల్లో పని చేస్తూ ఉండగా ఆ రైతు సమీపంలో పిడుగు పడటంతో ఆయన జేబులో ఉన్న ఫోన్ పగిలి రక్తగాయమైంది. హుటాహుటిన ఆయన్ని ఆసుపత్రికి తరలించిన కూడా వారం రోజులు మృతువుతో పోరాడి మృతి చెందాడు. అందువలన మండల రైతులు వర్షం ఉన్న ఈ రెండు రోజులు పొలాలకు వెళ్లకూడదని వర్షంలో వెళ్లేటప్పుడు ఫోన్లు వాడొద్దని సూచించారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచుతాయని వాతావరణ శాఖ తెలియజేస్తుందన్నారు.మండలంలో తెలుగు గంగ కాల్వ ప్రవాహం ఉధృతంగా ఉన్నందున జాగ్రత్త వహించాలని ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగిన ఎడల వెంటనే 9491077046 ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వవలెనని తెలిపారు. సచివాలయం సిబ్బంది అయా సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సోమవారం తాహసిల్దార్ తొట్టంబేడు మండలంలో ఉన్న కాజ్ వేలను, లోతట్టు ప్రాంతాలను పరిశీలించి ఆయా గ్రామాల ప్రజలకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఓ ప్రసూన, వీఆర్వో గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాన్ నేపథ్యంలో వాయిదా పడ్డ

# భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవం

- ఈనెల 8వ తేదీన అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజోత్సవం 9వ తేదీన అన్నదాన కార్యక్రమం

**నాయుడుపేట ,మేజర్ న్యూస్:** పట్టణంలో ఈనెల 8వ తేదీన అయ్యప్ప స్వామి 44వ జ్యోతి పూజ ఉత్సవం జరుగుతుందని భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం వారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం అధ్యక్షులు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ దిత్వ తుఫాను కారణంగా 4 వ తేదీన జరప తలపెట్టిన అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మంగళవారం అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.నాయుడుపేట పట్టణంలో గత 43 ఏళ్లుగా అత్యంత వైభవంగా భగవాన్ శ్రీ అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.44వ జ్యోతి పూజోత్సవ కార్యక్రమం డిసెంబర్ 8,9 తేదీల్లో కేరళ తరహాలో, భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వ వాతావరణంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి జ్యోతి పూజోత్సవ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా పట్టణ ప్రజలు,పెద్దలు,అయ్యప్ప స్వామి భక్తులు సహకరించాలని ఆ ప్రకటనలో కోరారు.

# ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని యూపీఎస్సీ కాకా తోపు నందు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిచే ప్రపంచ ఎయిడ్స్ దినం డిసెంబర్ 1 పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడం జరిగినది. డిసెంబర్ ఒకటి 2025 వ సంవత్సరము ముఖ్య ఉద్దేశ్యము ఎయిడ్స్ వ్యాధి పట్ల అంతరాయాన్ని అధిగమించడము ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతిస్పందనను మార్చడము ముఖ్య ఉద్దేశంగా ప్రపంచ దేశాలన్నీ 2030 నాటికి ఎయిడ్స్ రహిత ప్రపంచాన్ని స్థాపించాలని ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తున్నాయి. ఇందు లో భాగంగా ప్రతి ఒక్కరూ యువ కులు యువతులు సమాజంలో ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపించుటలో ముందడుగు వేయాలని అలాగే ఎయిడ్స్ వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వారిని సహృదయంతో చూడాలని వారి నుండి ఇతరులకు ఎయిడ్స్ వ్యాధి సోకకుండా తీసుకుని జాగ్రత్తల గురించి తెలియజేయాలని అలాగే ప్రజలు సురక్షితమైన శృంగారము జరపాలని అలాగే నిరోధ్ వాడకము సురక్షితమైన రక్త మార్పిడి కలుషితమైన సూదుల వినియోగము పై అవగాహన కగి ఉండాలని 2030 నాటికి ఎయిడ్స్ వ్యాధి లేని భారతదేశంలో నిర్మించుటలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సురేఖ, సబ్ యూనిట్ అధికారి జయశంకర్,డిపిఎమ్ఓ దయానిధి, వైద్య ఆరోగ్య సిబ్బంది పుర ప్రజలు పాల్గొన్నారు.



# దిత్వా తుఫాన్ లో కూడా ఆగని ఫించన్ల పంపిణీ

- తెలుగుదేశం నేత నెమళ్ళూరు బుజ్జి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పర్యవేక్షణలో పట్టణ పార్టీ అధ్యక్షులు గెడిపూడి విజయకుమార్ సూచనలతో ఎన్టీఆర్ నగర్ లో వార్డు ఇంచార్జి , యూనిట్ ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యంలో దిత్వా తుఫాన్ లో కూడా ఇంటింటికీ వెళ్ళి లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా నెమళ్ళూరు బుజ్జి మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 17 నెలలులో దాదాపు 50,763 కోట్ల రూపాయలు కేవలం ఈ సంక్షేమ పథకానికే అందించడం జరిగిందని చెప్పారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అనునిత్యం ఫించన్ల పంపిణీని పర్యవేక్షించమని కార్యకర్తలకు,నాయకులకు దిశానిర్దేశం చేస్తునే వున్నారు. దిత్వా తుఫాన్ వల్ల ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అధికారులను,నాయకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి మెదూరు శివకుమార్, చెంబేటి బాలయ్య, ఆకుల సునీత, శేఖర్, శంకరయ్య, సులేమాన్ , సచివాలయం సెక్రటరీలు మునిక్రిష్ణా రెడ్డి, ప్రభాకర్,ముని రాజేశ్వరి, మౌనిక, రేవతి, ఋతురాణి తదితరులు పాల్గొన్నారు.





# యర్రావారి పాలెం ఇంచార్జి తహసీల్దార్ గా వాసుదేవ కుమార్ బాధ్యతలు స్వీకరణ

యర్రావారి పాలెం, మేజర్ న్యూస్: యర్రావారి పాలెం మండల ఇంచార్జి తహసీల్దార్ గా ఎస్. వాసుదేవ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. మునుపు తహసీల్దార్ గా పనిచేస్తున్న పరమేశ్వర స్వామి పదవీ విరమణ పొందారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న ఎస్.వాసుదేవ కుమార్ కు యర్రావారి పాలెం మండల ఇంచార్జి తహసీల్దార్ గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు సమస్యలపై మధ్య వర్తులను ఆశ్రయించాల్సిన పని లేదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తెలియజేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారం పై తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# పండుగలా నూతన పెన్షన్‌ల పంపిణీ

**కుప్పం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో నూతన పెన్షన్ ల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగు తమ్ముళ్ళు పండుగ లా పంపిణీ చేశారు.సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని డీకే పల్లి, సామగుట్టపల్లి, 2వ సచివాలయ పరిధిలో అవ్వ తాతలకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు పార్టీ కాణిపాకం వెంకటేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ సత్యచంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, మున్సిపల్ కౌన్సిలర్స్ , క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన ఇన్చార్జి మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్‌ని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల రెండోసారి ఎన్నికైన రంగినేని చెంచయ్య నాయుడు మంత్రిని పుష్పగుచ్ఛంతో మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడుకి మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుభాకాంక్షలు తెలుపుతు దుస్సాలువ, పూల బొకేతో అభినందించి రైతులకు ఉపయోగపడే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మార్కెట్ యార్డ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే నాని, టిడిపి జిల్లా అధ్యక్షులు నరసింహయాదవ్, తిరుపతి నియోజకవర్గం ఇన్చార్జ్, రాష్ట్ర గ్రీనరీ కార్పొరేషన్ చైర్మన్ సుగుణమ్మ పాల్గొన్నారు.



## వర్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు వర్షంలో బసవయ్య పాలెం గ్రామంలో పర్యటించి పెన్షన్ పంపిణి చేశారు. యూనిట్ ఇంచార్జ్ కమల్ కుమార్, తొట్టంబేడు ఎంపీడీవో , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్ పసుపులేటి ఇంటికి విచ్చేసిన మంత్రి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ సోమవారం రాష్ట్ర హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ నివాసానికి విచ్చేశారు. మంత్రికి డాక్టర్ హరిప్రసాద్‌తో పాటు ఆయన సోదరులు వెంకటేశ్వర ప్రసాద్, శివప్రసాద్ కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం హరి ప్రసాద్ ఇంటిలో అల్పాహారాన్ని మంత్రి స్వీకరించారు. మంత్రితో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కుటుంబ సభ్యులు ఫోటోలు దిగి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.



## పెన్షన్ సమస్యలపై అవగాహన కార్యక్రమం

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మాజీ సైనికులు, వితంతువుల పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం రక్షణ మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన స్పర్శ్ వెబ్ ఆధారిత పెన్షన్ వ్యవస్థపై అవగాహన కార్యక్రమాన్ని ఈనెల మూడవ తేదీన జిల్లా కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ భవనము నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి కె.వి.రాఘవులు ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి, వైయస్సార్ కడప, అన్నమయ్య సమీప జిల్లాలకు చెందిన సుమారు 400 మంది మాజీ సైనికులు పాల్గొనే అవకాశం ఉన్నట్లు జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షన్ లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరణ, స్పెర్స్ డేటా వెరిఫికేషన్, స్పేస్ పోర్టల్ టెక్నికల్ సహాయం, రికార్డ్ ఆఫీస్ సిబ్బందితో సమస్యలను తెలియజేసే కావున మాజీ సైనికులు, వితంతువులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పింఛన్లు పెంచిన ఘనత సీఎం నారా చంద్రబాబుదే

**ఓజిలి, మేజర్‌న్యూస్:** పెన్షన్ పెంచుతామని ఎన్నికల ముందు చెప్పిన ప్రకారం మాట నిలబెట్టుకుని పెరిగిన పెన్షన్‌ను లబ్ధిదారులకు అందించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడికి దక్కుతుందని తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ఓజిలి మండల కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల లబ్ధిదారులకు తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. వృద్ధులకు వికలాంగులకు, ఒంటరి మహిళలకు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారుల కళ్లల్లో చాలా ఆనందం చూశామన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్లోనే అత్యధికంగా 4వేల రూపాయల పెన్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలియజేశారు. నిరుపేదలకు ఎంతో ఆర్థిక భరోసాన్నిస్తున్న ఈ పెన్షన్లు క్రమం తప్పకుండా ప్రతి నెల అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నట్లు చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల రూపాయల పెన్షన్ ను 4 వేలకు పెంచిందని, అని,వికలాంగులకు 6వేలు,10వేలు,15 వేల రూపాయల చొప్పున పెన్షన్లు అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో రూ.200 ఉన్న పింఛనను రూ.2వేలు చేసింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు అట్ల మల్లికార్జున యాదవ్, అధికారులు పాల్గొన్నారు.



## ఎస్‌జిఎస్‌లో ఘనంగా గీతా జయంతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగవద్గీత జయంతి సందర్భంగా శ్రీగోవిందరాజు స్వామి ఆర్ట్స్ కళాశాలలో సంస్కృతం, తెలుగు విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో గీతాజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.సత్యనారాయణ యువతలో ధర్మబోధ, నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేశారు. అనంతరం సంస్కృత అధ్యాపకుడు డా.కె కోటేశ్వరయ్య పరిచయ వాక్యాలను చెబుతూ గీతాజయంతి పర్వదినం విశిష్టతను తెలిపారు. తెలుగు, సంస్కృతం విభాగాధిపతి డా.ఎం.మాదన్న మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత ద్వారా ప్రపంచానికి చక్కని మానవ జీవన శైలిని అందించారన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.గి.మంజుల, డా.మణి, డా.కె.శ్రీదేవి, కే.రేవతి, సి.దివ్య, ఎం.ప్రదా, ప్రియాసింగ్, డా.వినోద్, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





**ఎస్వీజేసిలో గీతా జయంతి...** శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో భగవద్గీత ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం భగవద్గీత, వేడుకలను ప్రిన్సిపాల్ సి ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీయూ తెలుగు విభాగ విశ్రాంత అధిపతి దామోదర్ నాయుడు ప్రసంగిస్తూ భగవద్గీత భారతీయ సంస్కృతికి జీవన విధానానికి నిలువుటద్దమని తెలిపారు. సత్యం చెప్పటంలో ధర్మం నిలబెట్టడంలో గొప్పదనమున్నదని, నిజ జీవితంలో కర్తవ్య నిర్వహణలో గీత కార్యోన్ముఖుడ్ని చేస్తుందన్నారు. ఆత్మకు పట్టిన మలినాన్ని పోగొట్టి, ఆత్మజ్ఞానాన్ని, ఇంద్రియ నిగ్రహం, ఆత్మ పరిశుద్ధము పొందేట్లు చేసేది గీతయని తెలిపారు. అనంతరం విద్యార్థులందరూ భగవద్గీత సారాన్ని గ్రహించి, మంచి వ్యక్తిత్వంతో జీవం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పి.ప్రియవర్ధన బాబు, డా.కె. వెంకట రమణమ్మ, డా.వి. ప్రసన్నలక్ష్మీ, పి.జి.లావణ్య, వై.యమున, డా.సి.ఎల్.చెన్నా రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన:- ఎంపిడిఓ శేఖర్ నాయక్



**తడ మేజర్ న్యూస్:** దిత్వా తుఫాన్ వల్ల మండలంలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం ఎంపీడీవో శేఖర్ నాయక్ లోతట్టు ప్రాంతాలైన కాదలూరు, వాటంబేడు కుప్పం, రామాపురం గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారి తో కలిసి పర్యటించారు. గ్రామ ప్రజలతో కలిసి తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు అందరూ జాగ్రత్త గా వుండాలని, అత్యవసర పరిస్థిలో తప్ప, బయటకి రాకూడదని, రాత్రికి చలి గాలులు పెరిగే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుని ఇంట్లోనే వుండాలని ఎంపీడీవో కోరారు.వీరితోపాటు తెలుగుదేశం నాయకులు సెల్వం మరియు సచివాలయం సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.





## మాజీ మున్సిపల్ కమిషనర్ స్థలానికే రక్షణ లేదు

### ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి... స్థల యజమాని ఇందిరమ్మ ఆవేదన

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ సొంత స్థలానికే రక్షణ లేకుంటే..ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ లేట్ టి.దశరథ రామయ్య సతీమణి టి.ఇందిరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్)గా విధులు నిర్వహిస్తుండే వారన్నారు.1976లో శ్రీనివాసపురంలోని శ్రీ శ్రీనివాస కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నందు ఫ్లాట్ నెంబర్ 61ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు.తన భర్త దశరథరామయ్య 2018 ఆగస్టు 20వ తేదీన మరణించడం జరిగిందన్నారు. తన భర్త కొనుగోలు చేసిన స్థలాన్ని 1976 నుంచి నేటి వరకు ఎవరికీ విక్రయించడం జరగలేదన్నారు. అయితే అప్పట్లో తన భర్త దగ్గర పనిచేస్తున్నటువంటి జట్టు జేసుదాస్ కుమారుడైన జట్టు చంద్రపాల్ 1991 వ సంవత్సరంలో కడప రిజిస్టర్ ఆఫీస్ నందు ఫేక్ జి పి ఏ మరియు ఉపాధ్యాయ సంతకం ద్వారా సదరు ప్లాటును జిపిఏ చేసుకోవడం జరిగిందన్నారు. తరువాత చంద్రపాల్ తిరుపతికి చెందిన ఉప్పలపాటి జయచంద్ర నాయుడు భార్య అయినటువంటి ఉప్పలపాటి స్వర్ణలతకు 91వ సంవత్సరంలో విక్రయించారని తెలిసిందన్నారు. 1993వ సంవత్సరంలో చిత్తూరుకు చెందిన వి సుధాకర్ రెడ్డి కుమారుడు బి హరీష్ కుమార్ అను వ్యక్తికి వారు అమ్మడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఫ్లాటు హరీష్ కుమార్ ఆధీనంలో ఉంది. ఈ విషయంపై తాము శ్రీ శ్రీనివాస కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారికి చూపించగా ఈ స్థలం తమదేనని స్పష్టంగా చెప్పారన్నారు. ఫ్లాట్ కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లో తమ వద్ద ఉండగా చంద్రపాల్ అనే వ్యక్తి ఏ విధంగా జిపిఏతో రిజిస్ట్రేషన్ చేసుకుంటారని ప్రశ్నించారు. కావున సంబంధిత అధికారులు స్పందించి న్యాయబద్ధంగా చెందాల్సిన తమ స్థలాన్ని తమకు అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

